# కర్మల గుహ్య రహస్యము



# కర్మల గుహ్య రహస్యము

ప్రకాశకులు

**ప్రజాపిత బ్రహ్మాకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయము**

విశ్వకళ్యాణకారి భవనము, డో.నెం. 11-8-1, సుబ్బరామయ్య స్కూల్ దగ్గర

విజయవాడ-520 001, ఫోన్ : 0866-2564338

అంతర్జాతీయ ముఖ్య కేంద్రము : అబూ పర్వతము, రాజస్థాన్

# కర్మల గుహ్య రహస్యము

ముద్రణ : మే, 2014

ప్రతులు :
5,000

కవర్ డిజైన్ :
కాశీ

లేజర్ టైప్ సెట్టింగ్ :
కాశీ ఆర్ట్స్
సత్యనారాయణపురం,
విజయవాడ - 11.

Printers :
SWAMY OFFSET PRINTERS
Gandhinagar, VIJAYAWADA - 3
78211

## పరమపిత పరమాత్మ శివుడు
## ప్రజాపిత బ్రహ్మా ద్వారా నొసగిన
## జ్ఞానము ఆధారముగా
## ఈ పుస్తకము వ్రాయబడినది

విషయసూచిక

### కర్మల గురించి ఈశ్వరీయజ్ఞానము


I కర్మ, అకర్మ మరియు వికర్మ

II విధిని గుర్తించి నిర్వహించు కర్మ

III కర్మ-విధి

IV కర్మవిధానము మరియు దాని జ్ఞానము


V కర్మచేసిన ఎట్లు చేయవలెను?

VI పవిత్ర ప్రవృత్తి

VII కర్మల గుహ్యగతి

VIII కర్మ-గతి

IX వికార రహితమైన కర్మలనుండియే సుఖము మరియు శాంతి



# కర్మల గురించి ఈశ్వరీయ జ్ఞానము

ఈ ప్రపంచమునందలి ప్రతి ఒక్కరు కర్మ బంధనము నందు చిక్కుకొని యున్నారు. కర్మఫలము యొక్క సత్యమైన లేక సంపూర్ణ జ్ఞానము లేనందువలననే కర్మబంధనమున చిక్కుకొని యున్నారని స్పష్టమగును. పరమాత్ముడొక్కడే కర్మబంధనముల నుండి సదా ముక్తుడు. ఆ పరమాత్మునికే కర్మల గుహ్య ఫలితము యొక్క పరిపూర్ణ జ్ఞానము కలదు. పరమాత్ముడే మానవునికి కర్మల గురించి సత్యజ్ఞానమొసగి, యోగమును నేర్పి బంధనము నుండి ముక్తులగుటకు మార్గమును చూపును. పరమాత్ముని ద్వారా లభించిన జ్ఞానమే ప్రస్తుత పుస్తకము రూపమున ప్రచురింపబడినది. విషయము చాలా గంభీరమైనది. పుస్తకము చాలా చిన్నది. అందువలన దీనిలో అత్యంత సంక్షిప్తరీతిలో జ్ఞానము తెలుపబడినది.

-జగదీష్

# I. కర్మ-అకర్మ మరియు వికర్మ

"పాప-పుణ్యము"ల "కర్మ-వికర్మ"ల గుఱించి చిరకాలము నుండి వాదవివాదములు జరుగుచునే యున్నవి. పాప పుణ్యములలో ఎట్టి భేదమును లేదు. ఉన్న భేదమెల్ల మన దృష్టియందే అని కొందరి అభిప్రాయము. కొందరు పాపము అని తెలిపినదానిని మరికొందరు పుణ్యమని తెలుపుదురు. కాన దీనిని గుఱించి స్పష్టమైన జ్ఞానమేది? అను ప్రశ్న ఉదయించును. ఇక కర్మల గుఱించిన యితర ప్రశ్నలకు సమాధానమేది? ఉదాహరణకు కర్మఫలమును భోగించుట కొఱకు యోని పరివర్తన కలుగునా? లేక స్వర్గము-నరకము అను విశేష లోకములకు పోవలసివచ్చునా? ఇట్టి విభిన్న ప్రశ్నల పరంపరల గుఱించి శివబాబా మాకు స్పష్టమైన సమాధానములు తెలిపియున్నారు. జ్ఞాన సాగరుడైన అతని అనంత జ్ఞానమునుండి గ్రహించిన లేశమాత్రమైన జ్ఞానబిందువులను మాత్రమే దప్పికగొన్న ఆత్మలకు ప్రస్తుతము అర్పించుచున్నాము.

## కర్మలయొక్క సంబంధము దేశకాలముల ననుసరించి యుండును

ఈ ప్రపంచము నందు మానవులు చేయు కర్మ రహస్యమును తెలిసికొనుటకు ముందుగా వారి దేశ కాల పరిస్థితులు, వారు మెలగు సమాజమును గుఱించి కూడ తెలిసికొనుట అత్యావశ్యకము. ప్రతి చిత్రమునకు ఏదో ఒక విశేష భూమిక తప్పక యుండును. (There is no Picture without a back ground) అను ప్రామాణిక వాక్యమును అనుసరించి కర్మమునకు దేశ,కాల, సామాజిక వాతావరణములతో సంబంధముండుననుట నిత్య సత్యము. (Social, Cultural and Economical Environment and Ecology)

ఉదాహరణకు ఏ సమాజములో ధనికులు, పేదవారు అను రెండు వర్గములుండునో అక్కడ దొంగతనము, పరుల కష్టమును స్వలాభమునకై ఉపయోగించుకొనుట మొదలగునవి అధికముగా నుండును . ఏ దేశము, సమాజము, లేక కాలములో ఆర్థిక తారతమ్యమే జీవనము యొక్క మూలతత్వమై యుండునో, అందలి ప్రజలు ధనసాధనమే తమ ఏకైక ధ్యేయముగా భావించి ఎట్టి పద్ధతిలోనైనను ధనమును సంపాదించుటకు ప్రయత్నించెదరు. అందువలన అట్టి సమాజములో ప్రజలు లంచము, చీకటి బజారు (Black Market) మొదలగు అక్రమ కార్యములు చేయుదురు. ఏ సమాజములో జాతి యందు వీరత్వము, సాహసము, శారీరక సామర్థ్యములుండునో అక్కడ (Might is Right) బలమే హక్కుగా పరిణమించుట నిక్కము. ఇది తుపాకి గొట్టము నుండియే శక్తి ఉద్భవించుచున్న (Power comes from the barrel of a Gun) సిద్ధాంతమును ధృవీకరించుచున్నది. దీనిని బట్టి కర్మ, నీతియు పై విధముగా నుండునని విస్పష్టము. ఏ సమాజములో అందరు తృప్తిగా నుందురో వారి పరస్పర సంబంధముకూడా స్నేహ యుక్తముగనే యుండి ఆ సమాజములో దొంగతనములు, నేరములు వుండవు. "యధారాజా తధాప్రజా" అను సామెత సుప్రసిద్ధమైనది గదా! రాజు లోక ప్రియుడై, చరిత్రవంతుడైనచో ప్రజలు కూడ మంచి కార్యములు చేయు వారలై నైతిక విలువలను కాపాడుకొనుట యందు సంపూర్ణముగా కృషి చేయుచుందురు. అట్టి దేశములో, ఆ కాలములో ప్రజలు సౌమ్యులై, నెమ్మదస్తులుగా యుందురు. ఈ విధముగా వ్యక్తి యొక్క కర్మలు సమాజముపై, సమాజపు వ్యక్తుల చరిత్రపై ప్రభావము చూపుచుండును.

ఈ మాటలన్నిటినీ సమన్వయము చేయుచు శివ పరమాత్ముడు ఈ అనాది సృష్టి యొక్క ఇతిహాస చక్రమును తెలిపి

యున్నాడు. మానవ కర్మలను ఆధారముగా గ్రహించి పూర్తి ఇతిహాస కాలము ఐదు యుగములుగా విభజింపబడినది. ఎలా ఉడుకుచున్న పాత్ర నుండి కొన్ని మెతుకులు చూసి అన్నము ఉడికినదో, లేదో తెలుపగలమో అలాగే శివబాబా ప్రపంచములోని కొందఱి వ్యక్తులను ఆ కాలమునకు గుర్తుగా, లేక కర్మనాయకులు, మతస్థాపకులు, ధర్మరక్షకులు, యుగపరివర్తకులు లేక సంప్రదాయ స్థాపకులుగా తెలిపి కర్మల జ్ఞానమును ప్రసాదించుచున్నారు. వాస్తవముగా ఈ మతస్థాపకులందరూ ఒక గొలుసులోని పలు కొక్కెములే. (Links of the chain of world events) కారణము మరియు పరిణామము యొక్క ఇతిహాసము. చిత్రాధారముగా వ్యక్తి సమాజము, సమాజము-వ్యక్తి యొక్క క్రియ ప్రతిక్రియ ననుసరించి ఈ నాటకము జరుగును. ఏ విధముగా సామాజిక విజ్ఞానులు సామాజిక పరిజ్ఞానమునందలి (Social Sciences) నమూనాలను చూసి (Sample Survey) చేసి వాని నుండి నిష్కర్షగా నిర్ధారణ చేయుదురో అట్లే విశ్వ నాటకమునందలి వ్యక్తులు ప్రధాన పాత్రధారుల (Principal Actors) నుండి ఒక కొత్త ఇతిహాసక ధార తెలిసికొనవచ్చును. దానినుండి ఆ సమయపు నరనారీల కర్మస్థితిని కూడ తెలిసికొనవచ్చును. మనము శ్రేష్ఠ కర్మము సత్కర్మములని తెలుపు దానిలోనే చాలా రకములుండును. అట్లే మనము "వికర్మ" అను తెలుపు దానిలో కూడ అనేక రకములుండును. మతస్థాపకులద్వారా మనకు శ్రేష్ఠ కర్మ మరియు వికర్మల భేదము తెలుపబడెను. అవి ఆ కాలపు స్థితి, కర్మ యొక్క నమూనాలు. ఈ చిన్న పుస్తకములో యిన్ని వివరములు తెలుపుటకు వీలుకాదు. మేమిక్కడ సంక్షిప్తముగ విశ్వపు యితి హాసములోని సందర్భములలో అకర్మ లేక వికర్మ యొక్క భేదములను తెలిపెదము.

# కర్మ-అకర్మ-వికర్మల భేదము

ఏదయినా కొత్త సిద్ధాంతము తెలుపవలయునన్న మనము తెలిసిన దాని నుండి మొదలుపెట్టి తెలియని విషయమును గ్రహింప వలసియుండునని, వ్యాఖ్యానింపవలెనని (We should Proceed from known to unknown) శిక్షణ పద్ధతులలో తెలుప బడినది. కావున మొదట వర్తమాన యుగము నుండి మొదలిడును. ఈ యుగములో అవినీతి ముఖ్యధారగా ప్రవహించుచున్నది. దీనియందే మానవు లందరూ మునిగియున్నారు. మానవులు నేడు నైతికాంశమును ఒప్పుకొనుటలేదు. వారు ఆధ్యాత్మిక విలువలను తమ ఉన్నతికి అవరోధములుగా తలచెదరు. పెక్కు ధార్మిక గ్రంథములందలి విషయములను, వచనములను విజ్ఞాన శాస్త్రము తప్పని ఋజువు పరచినందున చాలమందికి ధర్మము మీద (నేడు ధర్మము తన నిజస్వరూపములో లేదు) నమ్మకము పోయినది. పెక్కుమంది విజ్ఞానమును, ధనమునే నేడు భగవంతుడని నమ్మెదురు. కొందరు పరమాత్ముని సర్వశక్తివంతునిగా ఒప్పుకొనరు. వారు ఆహార వ్యవహార సాత్విక నియమములను అనవసర బంధములని తెలిపెదరు. కొంత శక్తి, పూజ చేయువారు, వ్యాపారము చేయువారు, కోరికలు కలవారు వారి హృదయమనోరంజక రూపములను పూజించెదరు. ఇట్టి వాతావరణములో మానవులు అజ్ఞానవశమున చేయు ప్రతి కర్మయు "ఘోరవికర్మ"యే యగుననుట యదార్థము.

"దేహాభిమాని"యైన వ్యక్తి అనగా స్వయం "ఆత్మ" అని తెలిసికొనక పంచతత్వములతో తయారైన శరీరమని తెలిసికొని, పరమపిత పరమాత్మునితో ప్రీతిని జోడించుటకు బదులు కర్మేంద్రియముల ఆకర్షణలో బంధించబడి "వికర్మయే" చేయు చున్నాడు. ఈనాటి మానవ మానసిక సంక్షోభమునకు అశాంతి దుఃఖమునకు వికర్మయే కారణమైనది.

ఈ సామాజిక ఆర్థిక, రాజనైతిక, ధార్మికస్థితిలో ఎవరు పరమపిత పరమాత్మనుండి ఆత్మ, పరమాత్మ, సృష్టి, కర్మ, సాధన మొదలగు విషయముల సత్యమైన జ్ఞానమును గ్రహించి యోగయుక్తులై (అనగా ఆత్మికస్థితిలో వుండి) కర్మచేయుచుందురో వారి కర్మ "సత్కర్మ" యగును. అట్టి సత్కర్మలు చేయువారు వికారులుకారు. నిర్వికారులు. వారిని పతితులనుట పొసగదు. వారు పావనులుగా తయారగుటకు పురుషార్థము చేయుచున్నారు. వారి కొఱకు యీ యుగము కలియుగాంతము సత్యయుగారంభము యొక్క సంధి కాలమైనది. అదే కళ్యాణకారీ పురుషోత్తమ సంగమయుగము. దీనిని బట్టి సంక్షిప్తముగా కామక్రోధాది వికారములతో లేక దేహాభిమానముతో చేయబడు కర్మ "వికర్మ" యగుచున్నది. అపుడు దాని ఫలితము దుఃఖము, అశాంతి మరియు మానసికమైన అలజడియే అగును.

నేటి మానవులు తమోప్రధానులు, పతితులు, వికారులై యున్నారు. వారు కొన్ని రోజులలోనో లేక కొన్ని సంవత్సరముల లోనో ఇట్లు మారిపోలేదు. ఇట్టి స్థితి కలుగుటకు సమాజమునకు, వ్యక్తికి పూర్తిగా ఒక యుగము పట్టినది. అనగా వేయి సంవత్సరముల కంటే ఎక్కువ కాలమైనది. (Millenneum) సుమారు 1250 సంవత్సరముల ముందు మానవులు మిగుల మెరుగుగా నుండిరి. వారు త్యాగచింతనులై యుండిరి. తపో వాంఛ కలిగి స్వార్థత్యాగమునకై అభ్యాసముచేయుచుండిరి. భగవంతుని ఉనికిని ఒప్పుకొనుచుండిరి. నైతికములైన విలువలను ఆచరణలో పాటించుటకు ప్రయత్నించెడివారు. ధనము కంటే ధర్మమునకే విలువ నొసగుచుండిరి. ఆ యుగమునే "ద్వాపరయుగమ"ని అనెడివారు. ఆ యుగములో ధర్మకర్మములు రెండు చేతుల క్రింద నుండినవి. అపుడు కూడా వారు దేహాభిమానులై యుండిరి. కాని వారిలో మహాత్ములగుటకు బలమైన కోరిక యుండినది. దానికొఱకు వారు నిరంతరము మార్గములను వెదకు

చుండిరి. అజ్ఞానము, దేహాభిమానము, వికారముల కారణముగా వారి కర్మకూడా వికర్మయే యగు చుండెడిది. అయినచో వారి కర్మ అంత ఘోరపాపకరమైన కర్మ మాత్రము కాదు. వారు రజోప్రధానులై యుండిరి. ఈనాటి సమాజము యొక్క పరిణామ స్థితి ఒక్కరోజులో జరిగినది కానే కాదు. వందల సంవత్సరములుగా మానవుని పవిత్రత యొక్క కళలు క్రమముగా తగ్గుచూవచ్చిన పరిస్థితియిది. దీని పూర్వయుగము "త్రేతాయుగము". అపుడు సదాచారము, నైతికత, పవిత్రత, వైయుక్తిత సామాజిక మర్యాద ప్రతిష్ఠ యుండినది. ఆ త్రేతాయుగము నేటికి సూమారు 2500 సంవత్సరముల ముందుండినట. అప్పుడు ధర్మము, కర్మము, గృహస్థాశ్రమము వేరు వేరుగాలేవు. భక్తి, పూజ, మందిరము, మసీదు, చర్చి మొదలగునవి కూడ లేవు. ప్రతి వ్యక్తి యొక్క ఆచరణ, వ్యవహారము, వ్యాపారము అన్నియూ దివ్యత్వము కలిగియుండెను.

దీనికి 1250 సంవత్సరముల ముందు సత్యయుగము లేక కృత యుగమున సభ్యత తన ఉన్నత స్థానమందుండినది. లోకులు ధనధాన్యసంపన్నులై యుండిరి. కాని వారు విలాసవంతులుగాకాక తృప్తాత్మలై యుండిరి. వారికి కావలసినవన్నియూ లభించు చుండిననూ వస్తువ్యామోహముండెడిది కాదు. వారు దేహాభి మానులుగా కాక ఆత్మాభిమానులై యుండిరి. వారిలో వికారము నామమాత్రమునకైనా ఉండెడిదికాదు. వారు సకల దివ్యగుణ సంపన్నులై యుండిరి. వారిని దేవీదేవతలనెడివారు. అపుడు ప్రకృతి కూడా పరిపూర్ణ శుద్ధముగా సత్వప్రధానస్థితిలో నుండినది.

మానవులకు ఈ కర్మల యొక్క శ్రేష్టత యెప్పుడు ఎట్లు ప్రాప్తించినదో, పతనమెప్పుడు ఎట్లు జరిగినదో అన్న ప్రశ్న ఉదయించును? ఈ ఉన్నతి మరియు పతనము యొక్క ఇతిహాసములో కర్మలస్థానమేమి?

ఈ విషయములను గుఱించిన సత్యమును కలియుగాంతము మరియు సత్యయుగారంభము యొక్క సంధికాలములో శివబాబా జ్ఞానము, యోగము, దివ్యగుణముల ధారణ మరియు సేవ యొక్క శిక్షణ నిచ్చినపుడు తదనుసారముగా ఆత్మనిష్ట కలిగి పవిత్రతతో నాచరించు కర్మము "సత్కర్మము" "శ్రేష్ట కర్మము" "అలౌకిక కర్మము" లేక "దివ్యకర్మ" మగును. ఆ కర్మల ద్వారానే వారు స్వపురుషార్థము, స్థితి మరియు నిర్వికార స్థితుల యొక్క ఆధారముపై భవిష్యత్తులో అనగా సత్య, త్రేతాయుగములలో కర్మము, శుభము, భోగ్యకర్మము, పూర్వకాలములో చేసిన కర్మల ఫలితములే అచ్చట భోగింపబడును.

ఈ విధంగా ఆ యుగములోని వారి కర్మలు "అకర్మ" లయినవి. ఏలన వారు "వికర్మ" చేయరు. మరియు సంగమ యుగములోని పురుషార్థులవలె "సత్కర్మ"లు కూడా చేయరు. వారి కర్మము పూర్వకాలపు జ్ఞానము, యోగము ఆధారముగా జరుగును. ఇదే విధముగా త్రేతాయుగములో కూడా నిట్టి కర్మమే యుండును. తరువాత మానవులు దేహాభిమానులై ఏకర్మ చేయుదురో (ద్వాపర కలియుగములందు) అది వికర్మయగును. ప్రతి యుగములోను సత్వ, రజో, తమో, కర్మలు చేయు మానవులుండెదరని మానవులు నమ్ముచూ వచ్చిరి. ఇది శుద్ధ అబద్ధము. కలియుగములో కూడ సత్కర్మలు చేయు మానవులున్నారనుట తప్పు. ఈ యుగములో అందరును తమోగుణులుగనే యుందురు. కాని వారి తమో గుణములో అంతరముండును.

కర్మ, అకర్మ, వికర్మల యొక్క యీ రహస్యమును తెలిసి కొని ఇపుడు కలియుగాంతములో (సంగమయుగములో) శ్రేష్ఠకర్మ మరియు సత్కర్మ చేయవలయును. సత్యయుగ పావన సృష్టిలో సంపూర్ణ సుఖశాంతులను పొందుటకు పురుషార్థము చేయవలెను. వర్తమానయుగము "కళ్యాణకారి పురుషోత్తమ సంగమయుగమైన"

దని మనము తెలిసికొనవలెను. ఈ యుగమునందు పరమపిత పరమాత్మ శివుడు ప్రజాపిత బ్రహ్మ ద్వారా కర్మగతి యొక్క వాస్తవ జ్ఞానమొసగినాడు. ఆ ఈశ్వరీయ జ్ఞానము మరియు సహజ రాజ యోగము యొక్క ఆధారముగా మన కర్మలను శ్రేష్ఠ కర్మలు చేసికొని పాతవికర్మలను ప్రక్షాళనము చేసికొనవచ్చును. దీనివలన భవిష్యత్తు లోని రెండు యుగముల వరకు కావలసిన ఉన్నతమైన ప్రారబ్దమునకు గట్టి పునాదిని ముందే వేసికొనవచ్చును. కర్మాతీతస్థితి కూడ పొందవచ్చును.

## II. విధిని గుర్తించి నిర్వహించు కర్మ

ఆధ్యాత్మికవాదులందరు పరమాత్ముని "శాంతిసాగరుడని" ఒప్పుకొందురు. శాంతిసాగరుని సంతానమైన మన మనస్సులో మానసికమైన అలజడి కలుగుటయనగా మన విధిలో ఏదో లోపమున్న దనియే అర్థము. విధిలో లోపమున్నప్పుడు సిద్ధి సరిగా లభింపదు. ఇది సర్వసామాన్య నియమము. యుక్తిలేకున్న దుఃఖము నుండి ముక్తి కలుగదు. మానసిక కష్టము, అలసట చెందుట లేక మానసికమైన అలజడి నుండి విడుదల పొందుటకు కూడ కర్మము యొక్క విధి విధానమును సరియైన విధముగా తెలిసికొనుట అత్యావశ్యకము.

పరమపిత పరమాత్మ శివుడు మానవమాత్రుల కళ్యాణార్థమై కర్మలు చే సుటలో 16 విధివిధానములు తెలిపియున్నాడు. వాటిని వ్యవహారములో ధారణచేయుట వలన మానవ జీవితము శాంతిమయ మగును. ఎట్టి ఆందోళనలుండవు. షోడశ (పదునాఱు) విధి విధానము లను పాటించుట వలన మానవులు షోడశ కళాపరిపూర్ణులు కాగలరు. వారు పున్నమి చంద్రునికన్నా వెండివన్నె గల వెలుగుతో ఎంతో చల్లగా, ఆహ్లాదకరముగా ఇతరులకు శాంతినొసగ గలిగెదరు. ఆ పదునారు యుక్తులు క్రింద తెలుపబడినవి.

# 1. దేహీ అభిమానులై (ఆత్మాభిమానులై) కర్మ చేయుట

మానవులితర మానవులతో తమ వాస్తవిక "సంబంధము"ను తెలిసికొనక కర్మల నాచరించుట వలననే మానసికమైన అలజడి కలుగుచున్నది. సంబంధము తెలియనందున వారిలో స్నేహ భావముండదు. పైగా వారు తమ కర్తవ్యమునే తెలిసికొనరు. స్నేహము లేనందున లేక కర్తవ్యము తెలియని కారణముగా మానవులలో క్రోధము, ద్వేషము, ఈర్ష్య ఉత్పన్నమగును. అదే మానసికమైన అలజడికి కారణమగును. దీనిని ఒక ఉదాహరణ ద్వారా స్పష్టము చేయవచ్చును.

"రామచంద్ర" అను వ్యక్తి తన భార్యతో నెల్లూరు నుండి కాకినాడకు వెళ్ళుచెండెను. అతని తండ్రి ఒక జమీందారు. అతను గుడివాడలో నివసించుచుండెను. రామచంద్ర ముందే తాను ఫలానా తారీఖున ఫలానా రైలులో పయనించున్నట్లు మధ్య మార్గమున తండ్రి కూడా వారి వెంబడి పయనింపవలసినదని లేఖ వ్రాసియుండెను. వెంకటేశ్వరులు కూడా తాను తన కుమారునితో పయనించుటకు సమ్మతి తెలుపుచూ బదులు వ్రాసెను.

రామచంద్ర యొక్క వివాహము కొద్దిరోజుల క్రితమే జరిగినది. అతని భార్య ముసుగు వేసికొని యుండినది. ఆమె తన మామ వెంకటేశ్వరులను ఎప్పుడూ సరిగా చూచియుండలేదు. కాబట్టి గుర్తించలేకపోయినది. వెంకటేశ్వరులు కూడా తన కోడలను గుర్తించలేదు.

రైలు గుడివాడ స్టేషను చేరగానే రామచంద్ర దిగి తన తండ్రిని వెదుకుచూ రైలుబండి దిగి చివరదాకా వెళ్ళెను. వెంకటేశ్వరులు కూడా రైలు యింజను వైపు నుండి రామచంద్రను

వెదకుచూ వచ్చుచుండెను. ఇంతలో గార్డు పచ్చజెండా చూపగా రైలు బయలుదేరుటకు గంట కొట్టినది. వెంకటేశ్వరులు ఏ పెట్టె దగ్గర నుండెనో ఆ పెట్టెలో వెంటనే ప్రవేశించబోయి ద్వారము ముందర కూర్చున్న యువతితో లోనికి త్రోవ వదలుమని అడిగెను. అప్పుడా యువతి కఠినముగా "ఓ ముసలివాడా! కనబడుటలేదా? ఇక్కడ చోటెక్కడ ఉన్నది? నా తలపైన కూర్చుందువా? నీ బుద్ధి పనిచేయు చున్నదా లేదా? అని పలికెను. అందుకు వెంకటేశ్వరులు "రైలు బయలుదేరబోవుచున్నది. కొద్దిగా నిలబడుటకైనా చోటివ్వదు ఏమి ఈ యువతి? ఇంత మొండిఘటమై ఇట్లు కటువుగా మాట్లాడు చున్నది...." అని అనుకొనెను.

ఈ ప్రకారముగా ఒకరికొకరెవ్వరో తెలియకుండట వలన సంబంధమేమో తెలియకపోవుట వలన మానసికమైన అలజడి చెంది పిచ్చిగా వాదులాడుకొనిరి. గార్డు విజిల్ విని రామచంద్ర తన పెట్టె వైపుకు పరుగెత్తుకొని వచ్చెను. తండ్రి, కోడలు కోపోద్రేకముతో వాదు లాడుకొనుచుండుట చూచెను.

వారిని చూచి రామచంద్ర తన భార్యతో "పిచ్చిదానా! నీకు తెలియదా! ఈయన నీ మామ....!" అని చెప్పెను. ఆ మాటతో ఆమె అవాక్కయి మాట్లాడకుండా తన ముసుగును సవరించుకొని త్రోవ వదలెను. మామ కూడ "వహ్వా! వహ్వా" అని యింకేమియూ మాట్లాడలేదు. తండ్రి కొడుకులిద్దరూ రైలెక్కిరి. ఆ యువతి యిద్దరూ కూర్చొనుటకు స్థలమొసగెను.

దీనిని దీర్ఘముగా యోచించినచో యింత వ్యత్యాసము కలుగుటకు గల కారణమవగతమగును. వారిలో సంబంధమును తెలిసికొన్న తరువాత కర్తవ్యము బోధపడుటయో లేక ఆ సంబంధము తెలిసికొన్న తరువాత క్రోధము మానుకొనుటయో జరిగినది. ఈ సందర్భమున వారిద్దరికి దైహిక సంబంధముండెను. కాన ఒకరినొకరు

తెలిసికొనిరి. కాని ప్రపంచములో అందరికి యిట్టి దైహిక సంబంధమే యుండదుకదా! అప్పుడు వారిలో "సంబంధము" గురించి అర్థమేమి? వారిలో పరస్పర స్నేహమెట్లు కలుగును?

వాస్తవముగా మనము ఒక పరమపిత పరమాత్ముని అమర పుత్రులము. మనము ఒకరికొకరు సహోదరులము. ఈ మధురానుబంధము కారణముగా మనమధ్య ప్రగాఢ స్నేహము నిండియుండవలెను. మనందరిలో ఒకరిపైనొకరికి అభిమానము, సహయోగత్వము అను భావనలుండవలెను. మనమీ భావములను స్మృతిలో నుంచుకొని వ్యవహరించిన మనలో ఎట్టి అలజడియు కలుగనే కలుగదు. ఈ అలజడి లేక మానసికమైన అశాంతి దేహాభిమాన కారణముగా కలుగుచున్నది. మనము ఆత్మస్వరూపమును మననము చేసికొని ఆ స్థితిలో వున్నచో మనలో శాంతి కలుగును. ఆత్మ స్వయం శాంతిస్వరూపము. శాంతియే దాని స్వధర్మము. కావుననే దాని ధామము శాంతిధామమైనది. పరమపిత పరమాత్మ యిట్లు తెలుపుచున్నాడు. ఈ ధారణలో మనము గమనిక లేక శ్రద్ధ (Attention) యుంచినచో మనకు (Tension) మానసికమైన ఆందోళన కలుగనే కలుగదు. ఈ విధముగా మనము స్వస్థితిలో వుండి ప్రతి పరిస్థితిని ఎదుర్కొనినచో అన్ని సమస్యలు శాంతిగానే పరిష్కరింపబడును.

## ౨. నిరాకారి-నిర్వికారి-నిరహంకారి స్థితి

ఎప్పుడు మానవుడు స్వస్థితిలో అనగా నిరాకారియగు ఆత్మ స్థితిలో నుండడో అతనిలో నేదేని ఒక వికారముత్పత్తి యగునని పరమపిత పరమాత్ముడు తెలుపుచున్నాడు. అప్పుడు అతని దృష్టి వృత్తి అపవిత్రమగును. వారిలో "కామ" వికారముత్పన్నమగును. దానిని భోగించుట వలన మానవునిలో ఆత్మిక, నైతిక, మానసిక, శారీరక, దుర్బలత కలుగును. బలహీన వ్యక్తిలో శీఘ్రముగా క్రోధము

మరియు మానసికమైన అలజడి కలుగును. కామమునకు వశమైన మానవునిలో కామవాంఛ తీరకున్న క్రోధముత్పన్నమగును. దాని నుండి మానసికమైన ఆందోళన ఆవిర్భవించును. ఈ విధముగా దేహదృష్టి ద్వారానే మాత, పుత్రుడు, పతి, పత్ని మొదలగు సంబంధీకులపై మోహముత్పన్నమగును. ఆ మోహము వలననే తనవాడు- పరాయి వాడు అను భావము కలుగును. అపుడు తన వారిపై పక్షపాతము, అన్యాయమొనర్చియైన తన వారి కార్యము మొదట చేయుట, తన వారి కొఱకు ధనసంపాదనకై యితరుల కన్యాయము చేయుట వారిని తన వారుగా తలచి స్వయంపుత్రులు, మనుమలు, బంధువులు కలవాడని తలచి "అభిమానపడుట" మొదలగు భావములు కలుగును. ఈ విధముగా మనము నిరాకారి స్థితిలో నుండకున్న నిర్వికారస్థితిలో నుండలేము. నిర్వికారస్థితి లభింపకున్నచో నిరహంకారి కూడా కాలేము. దీని పరిణామముగా కలహక్లేశములు మానసిక ఆందోళన కలుగును. ఆత్మిక స్థితిలో అనగా నిరాకారి స్థితిలో స్థితియై కర్మ చేయుటవలన (Stage of relaxation) విశ్రాంతిలో నుండెదము.

## 3. కర్మేంద్రియములకు రాజై కర్మ చేయుడు

పరమపిత పరమాత్మ తెలుపుచున్నాడు కర్మేంద్రియములకు బానిసయైనవాడు సుఖనిద్ర యెరుగడు. ఎట్లు మధుపాన లోలుడు మధువులేక, భంగి త్రాగువాడు భంగిలేక, ధూమపానము చేయువాడు సిగరెట్ లేకున్న కలతచెందునో అట్లే కర్మేంద్రియములకు బానిసయైన వాని మనస్సు అదుపులో నుండదు. వీరి మనస్సు శరీరము రెండునూ మర్యాద మరచిపోవును. వారితరుల అధికారములను కూడా ఆక్రమించుకొందురు. ఉదాహరణకు ఏ వ్యక్తిలో "శబ్దసంయమ ముండదో ఆ వ్యక్తి వాక్కు విలాసమునకు ఆధీనమై హాస్యము,

తమాషా, తిట్లు, దూషణలు రూపములో మాట్లాడుచుండును. ఒకరిని నిందించెదరు, మరియొకరిని పొగడెదరు. వారు స్వార్ధమునకు లొంగిపోయి ఒకనిపై ఈర్ష్య కలిగి, చెడు దృష్టికి వశీభూతులై చెడు కార్యములను చేయుదురు. ఈ ప్రకారముగా వారు, తమ కొఱకు కష్టములు, సమస్యలు, వ్యవహారములు చేయుదురు. దానివలన కలత చెందిన మనసుగలవారగుదురు. అయితే మానవులు, "కమల నేత్రులు", "కమలముఖులు", "కమలహస్తులు" కావలయును. అనగా కర్మేంద్రియములకు వశీభూతులు కాకూడదు. వికారములలో మునిగి పోరాదు. వికారములే అలజడికి, సమస్యలకు మూలకారణము. మనము కర్మేంద్రియములపై రాజు కావలయును. మనస్సు పై రాజగుటకు రాజయోగము అభ్యాసము చేయవలెను. రాజయోగము కొఱకు ఆత్మికస్మృతి తిలకము నుంచుకొనవలెను. నియమముల సింహాసనముపై కూర్చొన వలెను. దివ్యగుణముల కిరీటము ధరించవలెను. లోక కళ్యాణమను గొడుగు పట్టుకొనవలెను. ఇట్లు చేయుట వలన ప్రకృతి సమస్త సుఖ సాధన సహితముగా మానవులకు దాసి అగును. అపుడు మానసి కాందోళన పాతాళమునకు పారిపోవును. ఎక్కడనూ కనపడదు.

## 4. ఇచ్ఛామాత్రము అవిద్య
## (కోరికల గుఱించి అజ్ఞానము)

మనము దీర్ఘముగా యోచించి చూచిన మానవునిలోని నిరంకుశములగు కోరికలే వారిని కలవరపరచును. "ఈ కోరికలు గుఱ్ఱము రూపముగా నుండును. కేవలము మూర్ఖులు మాత్రమే వానిపై కూర్చొనెదరు" అని యెవరో సత్యమునే తెలిపినారు. కోరికలు రాకుండా ఉండవు. అవి వశములో నుండవు. కళ్ళెములు త్రెంచి వేయును. ఎవరు తలపగుల గొట్టుకొనవలెనో వారే ఇట్టి కళ్ళెములేని

గు(రముపై కూర్చునెదరు. కోరికలు ఎంతెంత భోగించినా అంతంత బలపడును. అందుకే "మీరు ముసలివారయిననూ కోరికలు మాత్రము యౌవనముననే యుండును'' అను సామెత తెలిపెదరు. "తృష్ణానజీర్ణావయమేవ జీర్ణా" అని రాజా భర్తృహరి కూడ తెలిపినాడు. అనగా తృష్ణ బలహీనముకాదు కాని దానిని భోగించుకొలది మన పళ్ళు, చెవులు, నేత్రములు తక్కిన అన్ని యింద్రియములు జీర్ణించి శక్తి హీనములగును. మనలను మనము కోరికలకు సమర్పించుకొనుట బ్రేకుల్లేని మోటరుకారులో పయనించుట వంటిది. దానికి ప్రమాదము (Accident) అవశ్యము జరుగును. దుర్ఘటన జరుగదా? బోల్తాపడదా? అపుడు మనము అశాంతి నుండి రక్షింపబడగలమా?

ఆకాశములో నక్షత్రములన్నీ లేక ఎడారిలోని యిసుక రేణువు లన్ని కోరికలు మానవునికుండును. ఈ కోరికలు లోకేషణ, విత్తేషణ, పుత్రేషణ అని మూడు శీర్షకలుగా విభజింపబడినవి. కాని వీనిలో లెక్కలేనన్ని యున్నవి. వాటినన్నిటినీ పూర్తి చేసికొనుటకు ప్రయత్నము చేయుట కేవలము అజ్ఞానమే. సుఖసంతోషములతో నున్నవారు అదృష్టవంతులు. త్యాగమే మానవుని భాగ్యనిర్మాత. భోగము స్వయం మానవుని భోగించివేయును. అయినచో మానవునికి కోరికయే అజ్ఞానము అయిపోవు స్థితి రావలయును.

నిస్సందేహముగా మానవులెంత వరకు ఈ శరీరము మరియు ఈ లోకములో నుందురో అంతవరకు వారిలో 'కోరిక' లుండును. యోగి మరియు భోగి యొక్క కోరికలలో రాత్రి పగలు కున్నంత అంతరముండును. భోగి కోరికలు అనేకములు. అవి యన్నియూ స్థూల సంసారముల వెనుక పరిగెత్తుచుండును. యోగి నిరాడంబర జీవనము గడుపుచు, సదాచారవర్తనుడై లోకులకు అధిక సేవ చేయును. దివ్యగుణముల ధారణిచేసి పవిత్రుడు కావలెను అను కోరిక కలిగియుండును. యోగికి ఎవరిపై ఈర్ష్యకాని, ద్వేషము కాని యుండదు.

# III. కర్మ - విధి

మానవులు వారి వారి కర్మానుసారముగా సుఖదుఃఖములను పొందెదరు. వారు తమ కర్మల వలననే విశ్రాంతిని, మానసికమైన అలజడిని పొందెదరు. అందులకే ఈ ప్రపంచము కర్మ ప్రధానమైనదని తెలుపబడినది. ఇది ఒక కర్మక్షేత్రము. ఇక్కడ యెవరు ఏ కర్మలు చేయుదురో వారు దాని ఫలమనుభవించెదరు. ఇక్కడ కర్మేంద్రియ ముల నాధారముగా తీసికొన్నవారు కర్మచేసియే తీరవలయును. ఉదర పోషణ నిమిత్తము కర్మచేసియే తీరవలెను. అయినచో మానవులు జీవనమందు పూర్వ ముఖ్య విషయములను గుర్తుంచుకొని కర్మ చేసిన వారి ఏఏ జన్మల లెక్కాచారము మునిగిపోవును అను ప్రశ్న ఉదయించును. పాతకర్మల ద్వారా ఏర్పడిన అపవిత్ర సంస్కారములు తొలగి వర్తమానములో కూడా వారిచే నిట్టి అపవిత్ర కర్మ జరుగక వాని నుండి మానసికమైన అశాంతి, దుఃఖము కలుగకుండుటకు నిమిత్తము కాకుండును.

మానవకర్మల ఈ రహస్యము తెలిసికొనుటకు పరమాత్మ శివుడు అమూల్యమైన కర్మవిధులను తెలిపియున్నాడు. వానిలో ముఖ్యమైన నాల్గింటినిక్కడ పొందుపరచుచున్నాము.

## 1. యోగయుక్తులై కర్మచేయుట

పరమపిత పరమాత్మ శివుడు తెలుపుచున్నాడు. "యోగ యుక్తులుగా నుండి కర్మ చేయుడు" అని "యోగస్థకురుకర్మాణి" అని గీతలో కూడ తెలుపబడినది. పరమాత్ముని స్మృతితో నుండి కర్మచేయువారు "స్థిత ప్రజ్ఞులు" అనగా అచంచల నిశ్చయము మరియు స్థితకృత్యులైన వారని తెలుపబడును. వానిలోనే దివ్యబుద్ధి, కర్తవ్య పరాయణత ఉదయించును. యోగస్థితులైన మానవులు అన్ని

సాంసారిక ఆకర్షణలనుండి దూరమై పరమాత్ముని ప్రేమరసము, ఆత్మరసము మరియు కర్మాతీత స్థితిలో లవలీనమైయుందురు. అందువలన వారు కర్మలను తేలికగా, అనాసక్తముగా లేక అలిప్తముగా చేయుదురు. ఈశ్వరీయ స్మృతి కారణముగా వారు 'కర్మయోగు' లని పిలువబడెదరు. వారు కార్యవ్యవహారములు చేయుచున్నూ వారి మనస్సు పరమాత్మునిపై లగ్నమై యుండును. వారిని పరిస్థితులు ప్రభావితము చేయలేవు. స్థూల వస్తువులు లొంగదీసికొని నైతిక పథమునుండి వారిని దిగజార్చలేవు. ఇట్టిస్థితిలో నుండుట వలన వారు మధురము, అలౌకికము రసయుక్తమునగు స్థితిలో మునిగి యుందురు. ఆ స్థితి నుండి క్రిందికి దిగివచ్చుట కిష్టపడరు. ఆ స్థితిలో నున్నందుననే వారికెవరిపై విరోధము కాని, అనురాగము కాని యుండదు. ఎటువంటి పరిస్థితులలోను క్రుంగిపోవుటగాని లేక ఉత్తేజితులగుటకాని యుండదు. వారు యోగావస్థ అను Air conditioned పెట్టెలో ఎంతో విశ్రాంతిగాను శీతల సుఖస్థితిలో నుందురు. వారి సంస్కారము సాత్వికమయి ముందు తరములలో దేవతలగుదురు. కలహములు, క్లేశములు కలిగించు స్వభావమే వారికిపుడుండదు. వారితరుల దుఃఖములను హరించుటయేగాక పరిపూర్ణ సంతోషముతో తపస్వీమూర్తులుగా నుందురు.

## ౨. అష్ట శక్తులను ధారణ చేసికొని కర్మచేయుట

మానవుల మానసికస్థితి ఎనిమిది శక్తులలో నేదేని ఒక శక్తిని సరియైన రీతిలో ప్రయోగింపకున్న అశాంతి కలుగును. ఆ అష్ట శక్తులలో "నిర్ణయశక్తి" యొకటి. మానవులు సత్యము-అసత్యము, కర్తవ్యము అకర్తవ్యము, ఈశ్వరీయ-ఆసురీ, ధర్మము-అధర్మము, మర్యాద-అమర్యాద, లాభము లేక హానికరములో స్పష్టరూపముగా

భేదమును నిర్ణయము చేయునపుడు వారు తప్పటడుగు వేయుదురు. నిశ్చయపూర్వకముగా, ఆత్మవిశ్వాసముతో (Faith & confidence) కర్మ చేయలేరు. అస్థిరమగు మనస్సుతో కర్మ చేయుదురు. (Wavering & Whimsicamind) దీనివలన వారికి అలసట యెక్కువ, సఫలత తక్కువ. ఈ చంచలమైన స్థితి మనస్సు యొక్క ఏకాంతతను శాంతిని పోగొట్టుకొందురు.

2. రెండవది సహనశక్తి. మనలను గుఱించి యితరులు నిందాపూర్వకముగా, అవమానముగా, విరోధముగా మాట్లాడినచో మనస్సులలో అలజడి ప్రారంభమగును. సహనశక్తి లేకుండుట వలన యితరులయెడల కోపోద్రేకులమై మాటలు పెంచుకొందుము. ఈ శక్తియే లేకున్నచో మానవులు జీవితము దుఃఖపూరితమగును.

3. ఎదిరించుశక్తి లేనివారు ఎటువంటి చిన్న సమస్యలు వచ్చిననూ భయపడెదరు. వారు చిన్న సమస్యను కూడా పెద్దదిగా తలచెదరు. తమ బంధువులు మరణింపగా దుఃఖించి ధైర్య హీనులగుదురు.

4. ఇముడ్చుకొను శక్తి కూడా మిక్కిలి అవసరమైనది. ఎవరిలోనైనా గంభీరత లోపించిననూ, ఇతరుల మాటలను తన మనస్సులో దాచుకొను శక్తి లేకున్నను లేక యితరుల కర్తవ్యములను చూచి స్వయంవిశాల మనస్సుతో మర్యాదను ప్రకటింపలేకపోయినను ఇతరుల విచారములలో ఔన్నత్యమును చూచి కుళ్ళుకొనెదరు.

5. ఇదే విధముగా పరీక్షించు శక్తి చాలా మహత్వపూర్ణమైనది. ఒకరిని మంచివాడా-చెడ్డవాడా అని పరీక్షించి తెలిసికొనలేక పోయినచో అతనితో స్నేహము చేయవలెనా లేదా అను ఒక అనిశ్చితాభిప్రాయ మేర్పడును. అట్లు నిశ్చయము చేసికొనలేనివారు సులభముగా మోస పోవుటయేగాక చెడు సాంగత్యములో చిక్కుకొని ఝంఝూటములలో సతమతమగు పరిస్థితులలో చిక్కుకొనెదరు. ఆ పరిస్థితులే వారి దుఃఖమునకు కారణమగును.

6. మానవునికి విస్తారమును సార రూపములో తీసికొనివచ్చు శక్తి లేకున్న వారి చేష్టలు చూచి వారికే కోపము కలుగును. కొందరు మాట్లాడుట మొదలు పెట్టినచో వదలక మాట్లాడుదునే యుందురు. వారికి వార్తలను కుదించి తెలుపుటయే రాదు. ప్రపంచములో చాలమందికి ఈ శక్తియే లేదు. వారు వారి సంకల్పములను ఆపలేరు. దానివలన వారికి నిద్ర కూడా రాదు. ఔషధములు సేవించి నిద్రించెదరు. అయినప్పటికి వారు Freshness తేలిక తనమును అనుభవము చేయలేరు.

7. ఇదే ప్రకారముగా జీవితములో స్నేహము-సహయోగము చాలా అవసరము. ఒకవేళ ఒక వ్యక్తి కూడా కలియకున్నచో నితరులు అతని స్నేహితులుకారు. వారు కూడా అతనితో కలిసి మెలసి వర్తింపరు. వారు అతనియెడల సహనము చూపరు. సహయోగ శక్తి లేనందున పరస్పర భేదాభిప్రాయములు కలుగును. ఈ సహయోగము వలననే స్నేహము లభించును. వ్యక్తులతో ప్రగాఢమైన సత్సంబంధము నెలకొనును.

8. ఇవికాక శరీరము నుండి మరియు కర్మము నుండి స్వయము వేరుగానుండు సామర్థ్యమవసరము. ఎట్లు తాబేలు కర్మ చేసిన తరువాత తన కర్మేంద్రియములను ముడుచుకొనునో అట్లే మానవుడును అభ్యసింపవలెను. ఇట్టి యభ్యాసము కలవారు కర్మల నుండి దూరము కావలయునన్న దూరముండగలరు. వారు శరీరము నదుపులో నుంచుకొని మనసును ఏ సమయములో కావలసిన, కర్మల నుండి దూరము చేయగలిగి యుందురు. అపుడే వారి మనస్సు పూర్తిగా నిశ్చింతతను అనుభవింపగలుగును. మానవుడు తన మనస్సును దేహము నుండి మరియు కర్మము నుండి సంపూర్ణముగా వేరు చేయకుండుటయే ప్రపంచములోని మానసికములైన అలజడులకు ఒక ముఖ్యకారణము. వారి మనస్సు పూర్తి విశ్రాంతి ననుభవింప నందువలననే త్వరగా అశాంతిని పొందెదరు.

పైన తెలిపిన అష్టశక్తుల ఆధారము వలన మానవులు సంసారములో ప్రతి విషయమున సఫలత పొందెదరు. వారి జీవనము శాంతితో నిండియుండును. ముందు జన్మలకు కూడా వారు మంచి సంస్కారములను తీసికొని వెళ్ళెదరు.

## 3. సంతుష్టులై (Balance) ఆనందముతో వుండి కర్మచేయుడు

పరమాత్మ శివుడు తెలిపినాడు-రచయిత యెట్లుండునో రచనయునట్లే యుండును. కర్మ చేయుటకు ముందు మానవులు తమ స్థితిని చూచుకొనవలయును. నా స్థితి ఉల్లాసము, హర్షము, ఆనందముతో కూడుకొని యున్నదా లేదా అని గ్రహింపవలెను. విమానము బయలుదేరుటకు ముందు దానిని క్షుణ్ణముగా ఎట్లు పరిశీలించెదరో, రైలు బయలుదేరుటకు ముందు మేస్త్రీ వచ్చి ప్రతి పెట్టె క్రింద సుత్తితో కొట్టి దానిలో నెట్టి ఓటు శబ్దము వచ్చుచున్నదా అని చూచునో అట్లే మనము కూడా మన శరీరమను బండి నడుపుటకు ముందు మన స్థితి సరిగానున్నదా లేదా అని చూచుకొనుట అత్యవసరము. విమానచోదకుడు విమానము నడుపుటకు ముందు ఆరోగ్యమును డాక్టరుచే పరీక్షింప చేయుదురు. వారు మధుపానము సేవించిరా? లేదా? వారి బుద్ధి సరిగానున్నదా మొదలగునవి యన్నియు పరీక్షింపబడును. ఇదే విధముగా మానవ జ్ఞాన చక్షువు సరిగా పనిచేయుచున్నదా? మనస్సు కామము, క్రోధము, మోహము మొదలగు మత్తులో లేదు కదా. ఇతర మానవులతో వారి స్వభావము కలియకున్న దుర్ఘటన జరుగును. అందువలననే శివబాబా యిట్లు తెలిపినాడు. సంతుష్టత (Contentment) మరియు ఆనంద (Bliss) స్థితిలో నుండవలెను. ఈ స్థితిలో వుండి కర్మ చేయుటవలన తనలోని అలజడి తొలగుటయే గాక యితరులకు కూడ శాంతి

కలుగును. మనము పరమాత్మునితో మన సంబంధమును గ్రహించుటయే గాక వర్తమాన సంగమయుగములో మన యీ కర్తవ్యములను తెలిసికొని మనమితరులకు కూడ మహదానంద మిచ్చినపుడే మనలో ఈ స్థితి యుండును.

## 4. ప్రేమ మరియు నియమముల పాలన

ఒకరి గురించి అతి ప్రీతిగా నుండుట, ఇతరులయెడల ప్రేమను వదలి నియమముతో ప్రవర్తించి కర్మచేయుట, ఇది కూడ మానవుని కర్మలలో తప్పగుటకు గల కారణము. ప్రేమకు పేరు కాని నియమ నిబంధనావళిగాని లేవనుటయే Love knows no laws అను సూక్తియు దీనినే నిరూపించుచున్నది. నియమము లేని జీవితమున్నదా? నేను నియమమును ఏ పరిస్థితులలోను వదలిపెట్టను అనువారి స్వభావము కఠినముగా నుండును. వారిలో కోమలత్వమే యుండదు. ఈ రెండింటి పరిణామము సరిగా నుండదు. నియమములను, ఈశ్వరీయ జ్ఞానమర్యాదను ఉల్లంఘించువారు దుఃఖితులగుదురు. ప్రేమను వదలి న్యాయము లేక నియమములను అనుసరించువారు మానవులకు శత్రువులగుదురు. ఈ రెండింటి పరిణామము అశాంతిని, అలజడిని కలిగించునదియగును. మనము కర్మచేయునపుడు రెండింటిని సమానముగా నుంచుకొని కర్మచేయవలెను. జీవనములో సామరస్యము లేకున్న చెడుపేరు కలుగును. "అతిగా మాట్లాడకూడదు., అతిగా మాట్లాడుట కంటే నూరకుండుట మంచిది. అతిగా వాన కురియ కూడదు. అంతకన్న కురియకుండుటయే మేలు" అని ఎవరో చాల చక్కగా తెలిపినారు.

## 5. తప్పును ఒప్పుకొని కర్మను సరిచేసికొనుట

పరమపిత పరమాత్మ యిట్లు తెలిపినాడు. ఏదయినా తప్పు జరిగిపోయినచో దానిని నిజమైన మనస్సుతో ఒప్పుకొనవలయును.

అందువలన మానవుని మనస్సుపై భారముండదు. అతని అంతరాత్మ అతనిని వేధించదు. ఇతరులు వారిపై దయ, క్షమ చూపెదరు. వారిని నిజమైన సజ్జనుడని తెలిపెదరు. దీనివలన వారికి మానసికమైన అశాంతి కలుగనే కలుగదు. ఒకవేళ కలిగినను శీఘ్రమే తొలగిపోవును.

తప్పును నిజమైన మనస్సుతో ఒప్పుకొనుట వలన అది తేలికయై పోవును. ఆ తప్పు కారణముగా అనేక అబద్ధములు చెప్ప వలసిన పనిలేదు. అందువలన తప్పులు పెరుగవు.

ఒకమారు చేసిన తప్పును మరల చేయకుండటయే ఉత్తమ పురుషార్థము. దీనిని అనుభవపూర్వకముగా అనుష్ఠించుట వలన మానవుని కర్మ సత్కర్మమగును. దాని వలన నేను మంచివాడగు చున్నానను సంతోషము కలుగును. అపుడు మానసికమైన అశాంతి కలుగు ప్రశ్నయే లేదు?

పూర్వజన్మల పాపము దగ్ధమైనపుడు మానవునకు పరిపూర్ణ శాంతి లభించును. పూర్వజన్మల వికర్మలు యోగాభ్యాసముతో పాటు పై తెలిపిన యుక్తులు పాటించిన తొలగును. మానవులు యోగ యుక్తులై ఈ జన్మములోనే ఆనందమును పొందగలిగినచో భవిష్యత్తులో పరిపుర్ణ శాంతిని గడింపవచ్చును.

## IV. కర్మవిధానము మరియు దాని జ్ఞానము

మానవుడు స్వభావముచే అల్పజ్ఞుడు, జననమరణ చక్రములో వచ్చువాడు, కర్మబంధనములో చిక్కుకొనియున్నాడు. వారు కర్మ యొక్క గుహ్యగతిని యదార్థముగా పరిశోధించి తెలిసికొన లేరు. ఒకవేళ వారు కర్మగతిని సరిగా తెలిసికొని వుంటె భవ, దేహ కర్మ బంధనములలో చిక్కుకొని యుండరు. వారు స్వయముగా కర్మబంధనములో యున్నారని దీనివలన స్పష్టమగును.

కర్మబంధమున నుండి విముక్తులగుటకు కావలసిన సత్యజ్ఞానమును కర్మాతీత పరమాత్మయే యొసగును. అందులకే అతనిని "దయాళుడు", "కృపాళుడు", "కరుణాసాగరుడు" అని పిలిచెదరు. ఎవరు స్వయంముక్తులో వారే యితరులను బంధనము నుండి విడిపించగలరు.

పరమపిత పరమాత్మ శివుడు ఈ సృష్టిలో అవతరించినపుడు మానవాత్మలన్నియు దుఃఖము, అశాంతి పాశములలో చిక్కుకొని యుందురు. పరమాత్ముడు కర్మలయొక్క జ్ఞానమొసగి పాశములలో చిక్కుకొనియున్న వికారాత్మల పాశములను విడిపించు విధివిధానములను తెలుపును. అందులకే శివుని "పశుపతినాధుడని" పిలుతుము. పరమపిత పరమాత్మ ప్రజాపిత బ్రహ్మ తనువులో దివ్యాలౌకిక అవతరణ గావించి కర్మబంధము నుండి ముక్తులగుటకు తెలిపిన 16 యుక్తులలో నాలుగింటిని యిక్కడ సంక్షిప్తముగా తెలుపుచున్నాము.

## 1. నిమిత్తమాత్రుడవై కర్మ చేయుము

పరమపిత పరమాత్మ శివుడు, అశాంతి, దుఃఖమునుండి ముక్తులగుటకు (విడుదల పొందుటకు) కర్మలను వదలివేయమన లేదు. కర్మలను నాకర్పణ చేయుము. సన్యాసి కాక నిమిత్తమాత్రుడవై (Trustee) కర్మలు చేయుము అనునదియే అతని మహోపదేశము. స్వయం నిమిత్తమాత్రుడనని, శివబాబా ఆజ్ఞానుసారముగా అతనినే ప్రభువుగా తలచి కార్యము చేయవలెను. ఈ ప్రకారముగా అర్పణమయ బుద్ధితో కర్మ చేయుటవలన మానవుని మనస్సు తేలికయగును. అపుడు వారు స్వయం ఈశ్వరీయ కార్యము కొఱకు ఒక సాధనము కాగలిగితిమని తలచెదరు. అటుపై వారు తమ

మనస్సును, ధనమును, తనువును ఆసురీ కార్యముల కొరకుప యోగింపరు. వారు పరమాత్మనే నిర్దేశకుడుగ మార్గదర్శియగు అధిపతిగా తలచెదరు. అందువలన వారు ఆలోచన చింత చేయక కేవలము ప్రభుప్రియ కార్యమునందే సతతము ప్రయత్నశీలు రగుదురు. స్వయం పరమపిత పరమాత్ముని వారమని తలచుటవలన వారు నిశ్చింతులుగా నుండెదరు. ప్రతి పరిస్థితిని తమ కళ్యాణముగా తలచెదరు. లాభము కలిగిన సంతోషపడుట, హాని జరిగిన దుఃఖించుట జరుగనే జరుగదు. వారు కర్మను 'మాన-మర్యాద' సాధనముగా కాక ఈశ్వరాజ్ఞ యొక్క పాలనయనియే తలచి చేయుదురు. నిమిత్త మాత్రులమని భావించుట వలన కోరిక లుంచుకొనక నిష్కామబుద్ధితో కార్యము చేయుదురు. దీనిలో నేను నాది అను భావముండదు. ఇట్టి ఆచరణ వలన మోహము, అహంకారము, ఆలస్యము నుండి విడుదల పొందుదురు. అపుడు వారి మనస్సులో మానసికమైన అశాంతి అనుమాటయే వుదయింపదు.

## ౨. లోక కళ్యాణార్థము కర్మ చేయుట

పరమపిత పరమాత్మ శివుడిట్లు తెలిపియున్నాడు. "ఏ కార్యము చేసినను దానివలన లోకులకు కళ్యాణమగునా లేదా అని గ్రహింపవలెను" అని. మన వృత్తి, దృష్టి, కృతి యీ మూడిటిలో దేని మూలమున గాని ఎవరికిని అకళ్యాణము (కీడు) జరుగలేదు కదా అని చూచుకొనవలెను. అకళ్యాణము లేక హానియను మాట సంకల్ప మునందును రాకూడదు. మా పరమపిత విశ్వకళ్యాణి అయినాడు. అందులకే అతని పేరు "శివ" అయినది. మన కళ్యాణకారి కార్యము యొక్క యీ యుగము కూడ కళ్యాణకారి అయినది. అందుకే ఇది పురుషోత్తమ సంగమయుగమని పిలువబడును. దుఃఖమును

హరించువాడు, సుఖమునిచ్చువాడగు పరమాత్ముని సంతానమగుట వలననే మన మితరులకెట్టి చెడు చేయకూడదు. ఇతరుల గుఱించి చెడుగా కూడా ఆలోచింపకూడదు.

"సర్వేజనాః సుఖినోభవంతు" అని భక్తులు వారి ప్రార్థనలో తెలిపెదరు. అనగా "హే ప్రభూ! అందరు సుఖవంతులుగా, రోగ రహితులుగా నుండనిమ్ము. ఎవరికి లేశ మాత్రమున దుఃఖము కలుగ కూడదు." పరమపిత పరమాత్మ శివుడు తెలిపినాడు. "ఇతరులకు దుఃఖము కలిగింపవలదు, ఇతరుల నుండి దుఃఖమును పొందవలదు. ఏలనన దుఃఖమొసగువారు స్వయం దుఃఖితులై మరణించెదరు." మనము త్రికరణ శుద్ధిగా (మనో వాక్కాయ కర్మలతో) అన్ని ఆత్మలకు సుఖమే కలిగింపవలయును. అందరికి సుఖము, ఆనందమునే పంచవలయును. అందరికీ సుఖమార్గమును చూపవలెను. ఎవరికినీ మనము దుఃఖము కలిగింపకున్నచో మనల నుండి యెవరికీ శాపము సంభవింపదు. ఇతరులెవరు మనపని వలన కండ్ల నీరుంచుకొనకూడదు. మన మితరుల ఎడల నిరంతరము జ్ఞాన రత్న ప్రకాశమునే వెలువరించవలెను. మనము పరచింతనచేసి మనకై మన పతనమును కీడును కలిగించుకొనరాదు. ఇక్కడి మాటలు అక్కడ, అక్కడి మాటలిక్కడ చెప్పి మందరవలె వ్యవహరించి కొంపలు ముంచరాదు. అట్లు పరిశుద్ధముగా నున్నపుడే మన భావన, మన కృతి "శివసంకల్పము" వలె కళ్యాణకారి అగును. అపుడు నిశ్చయముగా మనలో అలజడి, క్రోధము, అశాంతి మొదలగు వుద్రేకములు కలుగనే కలుగవు.

మన కర్మల వెనుక సేవాభావమున్నపుడు ఇతరులతో మనకు అభిప్రాయ భేదములు కలుగవు. మనము సదా ఎల్లరి శుభమును చింతింపవలెను. హితైషులైన మన కితరుల యెడల ద్వేషభావ ముండరాదు. మనము అందరి ఆశీర్వాదములకు పాత్రుల మైనపుడే మనకు శాంతి కలుగును.

# కర్మలకు అతీతంగా మరియు ప్రియముగా నుండి కర్మలు చేయుట

ఇది కలియుగాంతము. సత్యయుగారంభ సమయమైన సంగమయుగమని పరమపిత పరమాత్ముడు తెలిపియున్నాడు. ఈ సమయములో పంచతత్వములు తమోప్రధానమైపోయినవి. అన్ని వస్తువులు నిస్సారములైనవి. ప్రతి మానవుడు ఏదో ఒక రకమైన దుఃఖము, చింత, రోగము, శోకముతో పీడింపబడుచున్నాడు. అందరిలో పలురకములైన ఆసురీ గుణములు చోటు చేసికొన్నవి. అందరూ వికర్మల బంధనములో బంధింపబడియున్నారు. ఈ సమయమున నిజమైన సుఖము లేదు. అట్టి యెడల ఈ పాత ప్రపంచము పైన మనసు నేలయుంచవలెను? ఈ ప్రపంచములో అంటియు అంటక కర్మ చేయుమని పరమపిత పరమాత్మ తెలుపుచున్నాడు. ఈ దేహమును శివబాబాకు అర్పణ చేసినచో తక్షణము మనకడ మిగిలినది ఏది? ఈ దేహము, ప్రపంచము యొక్క స్మృతి, ఆసక్తి వదలి మనము అన్ని సంబంధములను ఒకే శివబాబాతోనే జోడించవలెను. ఈ ప్రపంచములో సారమేమున్నది? ఇది మూడు దినముల ముచ్చట లేక నాలుగు దినముల నాటకము. ఇక్కడి అన్ని ప్రాణులు అసమర్థములైనవి. మన ప్రియతమునిగ పరమాత్ముని గావించుకొని చేయు కర్మలలో సామర్థ్యము కలుగును. ఇతర ఆత్మలతో మన కర్మలు పరిగణనకు రావు. మనమీ ప్రపంచము నుండి వేరుగా నుండి అనగా ఈ ప్రపంచపు హద్దులనుండి విడివడి అపారమైన అలౌకికానందము అనుభవించుట వలన మనము అందరికీ ప్రియులుగా నుండెదము. నిస్వార్థ ప్రీతి గలచోట జీవనములో కేవలం సుఖమే యుండును.

ఈ ప్రపంచములో మనము రెండు రోజుల యాత్రికులము అయినాము అని గ్రహించి కర్మలు చేయవలెను. ఇది మాయా

ప్రపంచము. మనకు అన్ని సంబంధములు ఆ ఒక్క శివబాబాయే అయియున్నాడు. మనము పరదేశవాసులమయినాము. అన్ని మనుష్యాత్మలు పరమపిత పరమాత్ముని సంతానమగుట వలన అందరనూ సోదరులైనారని గుర్తించుకొనవలయును. మనకు ఎవరితోను ఇపుడు వైరము, విరోధము లేదు. మన దేహము కూడా మనది కాదు. దీనిని శివబాబాకు (పరమాత్మునికి) అర్పణ చేసినాము. ఇది కూడ అపవిత్రత నుండి ఉద్భవించిన వస్తువైనది. ఈ దేహముతోనే మనకు సంబంధము లేకున్న మనకు నితరులతో ఏమి సంబంధముండును? ఈ ప్రకారముగా అనాసక్త భావముతో కర్మలు చేయు యోగికి అశాంతి యెందుకు కలుగును?

## 3. వికర్మ చేయకూడదు, వికర్మను వినాశనము చేసికొనవలెను.

పరమపిత పరమాత్మ శివుడు మాకు ఇది కూఢ తెలిపి యున్నాడు. మానవ ఆత్మలు అనేక పూర్వజన్మలలో దేహాభిమానము, అజ్ఞానము కారణముగా ఎన్నో వికర్మలు చేసినారు. ఆ వికర్మల ఫలితముగానే నేటి మానవులకు ఏదో ఒక రకమైన దుఃఖము, అశాంతి ఏర్పడినవి. ఈ వికర్మల రూపమైన కంటకారణ్యము నెట్లు తుదముట్టింపవలెనను ప్రశ్న ఉదయించును? ఒకవేళ వానిని భోగించి పరిసమాప్తము గావించుకొనదలచినచో అవి అంతటితో అంతమగుట చాల కష్టము. పైగా అవి ఇంకనూ వృద్ధి అయినచో అపుడేమి చేయవలెను? అన్నది. ప్రశ్న.

ఈ వికర్మలు యోగాగ్ని ద్వారానే దగ్ధమగునని పరమపిత పరమాత్మ శివుడు మాకు తెలిపియున్నాడు. మనము అశాంతి, చింత, అలజడి, దురదృష్టము మొదలగువాని నుండి ఎల్లప్పటికీ విడుదల

పొందుటకు "యోగాగ్ని"ని ప్రజ్వలితము చేసి ఈ వికర్మలను భస్మము గావింపవలసి యున్నది.

ఎప్పుడు యోగములో వుందుమో అప్పుడు మన కర్మ "అకర్మ"యే యగును. "వికర్మ" కాదు. వికర్మ అనగా వికార యుక్తముగా చేయు కర్మ. ఈ వికర్మల వుత్పత్తి దేహాభిమానము వలననే కలుగుచున్నది. ఇక ఈ దేహాభిమానము దేహమను భావములో నుండుట వలనను ఆత్మను మరచిపోవుట వలనను కలుగుచున్నది. దీనికి నివృత్తి దేహభానమును తొలగించి ఆత్మిక స్థితిలో వుండుటయే. దీనినే "యోగము" అందుము. యోగము లేనిచో మానవ జీవనమున నిత్యసుఖముండనే యుండదు. ఈ యోగము లేనిచో "సర్వదుఃఖనివృత్తి" మరియు "సర్వసుఖ ప్రాప్తి" కలుగదు. యోగము లేక అశాంతికి గల మూలకారణము సమూలముగా తొలగిపోదు. యోగము కాక రెండే అవస్థలు కలవు. భోగము లేక వియోగము. ఈ రెండు కూడా దుఃఖాంతములే. వీనితో శాంతి నాశించుట నిరాశను ఆశ్రయించుటయే. అందువలన పరమపిత పరమాత్మ తెలుపుచున్నాడు "బిడ్డలారా! యోగులుగా కండి. యోగయుక్తులై కర్మలు చేయుడు. యోగములో స్థితులగుటకు నియమములను పాటించుట ఆవశ్యకము." నియమములను పాటించునప్పుడే పవిత్రత నెలకొనును. మనము ప్రస్తుతము మరల వికర్మలు చేయకూడదు. వికర్మలను దగ్ధము చేసికొనవలెను. దృఢ సంకల్పమున్నపుడు పవిత్రమగుటకు యోగయుక్తులగుటకు పురుషార్థము నిర్వహించుటకు వీలగును. ఈ వ్రతము చేయు శూరులు మానసికమైన ఆందోళన చెందరు. వారు మాయ మరియు పరమాత్ముడు అను రెండింటిని తెలిసికొని మాయపై విజయము పొంది యోధులగుదురు.

## V. కర్మ చేసిన యెట్లు చేయవలెను?

ఈ ప్రపంచమెందులకు నిర్మింపబడినదని కొందరు ప్రశ్నింతురు. యీ జీవితములో దుఃఖము అనుభవించేవారే యీ ప్రశ్న వేయుదురు. ఆరోగ్యముగా, ధనధాన్య సంపత్తులతో తులతూగు వారికి నిట్టి ప్రశ్నతో ప్రమేయమే యుండదు. వారు సుఖములను అనుభవించుటలోనే నిమగ్నులై యుందురు. అయినచో వారిపుడు ఏ రకమైన కర్మ చేయుచున్నారో తదనుసారముగా ప్రపంచము నిర్మింపబడునని వారికి కూడా తెలియవలెను. ఈ ప్రపంచము ఎందుకు తయారయినది? ఇది యిట్లు ఎందుకు నిర్మితమయినదను వారికి కూడా మా నివేదన అయినది. వారీ మాటపై గంభీరముగా ఆలోచించియు, బంధుమిత్ర సంబంధమైన మరియొక చిన్న ప్రపంచమును తమకుతామై నిర్మించుకొనుచున్నారు. ఇది వారు స్వయముగా తమ కర్మల నుండి తయారుచేసికొన్నదే. భవిష్యత్తులో సుఖించుటకై వర్తమాన కర్మల మూలకముగా ఒక చిన్న ప్రపంచమునే రచించుకొనుచున్నాడు. ఇట్లు మనము భవిష్యత్తులో అనుభవించుటకై పూర్వ కర్మల ఫలము నిలువచేయుచున్నాము. ముందుగానే కూడబెట్టి నిలవయుంచిన కర్మఫలమును భోగించుట కొరకై మనము మిత్రులు, సంబంధీకులు, శత్రువులు మొదలగు చిన్న ప్రపంచమును సృష్టించు కొనుచున్నాము. ఎట్లు ప్రతి తోటమాలి తోటలో స్వహస్తములతో విత్తనములు చల్లి పెరిగిన వృక్షములను వనముగా చేయుచున్నాడో అట్లే ప్రతి మానవుడును కర్మల రూపమున భవిష్యద్బీజములను నాటి ఒక సంసారణ్యమును నిర్మించుకొనుచున్నాడు ఈ ప్రకారము, అనాది కాలము నుండి మనుష్యాత్మలమైన మనము ప్రపంచమున విత్తనములు నాటి తత్ఫలితమును పొందుచున్నాము.

ముఖ్యముగా మా అభిప్రాయము యీ ప్రపంచము నెవరెందులకు నిర్మించినారు అని కాదు. ఇది యెట్లున్నదో దానిని

మనమందరము, పూర్వజులము మన కర్మల ద్వారా నిర్మించినాము. ఇపుడు మనము పూర్వ కర్మఫలమగు దుఃఖము నుండి ఎట్లు విముక్తులము కావలయును. భవిష్యత్తులో మనకు మరల దుఃఖము కలుగకుండా నుండుటకు ఈ వర్తమానములో ఎట్టి కర్మ చేయవలెను. అను ప్రశ్న వుదయించవలెను. నేడు సుఖ భోగములలో నిమగ్నులైన వారిట్టి ప్రశ్న వేయరు. కాని వారికి కూడా మా నివేదన యున్నది. దేనిని వారు సుఖమనుకొనుచున్నారో అది దుఃఖాంత సుఖము. అది సంపూర్ణ, సర్వకాలిక, సర్వదేశిక, సర్వాంగీణ సుఖము కాదు. దానిలో తనువు, మనస్సు యొక్క సుఖము వున్నది. అందులో ఒక పెద్ద లోపము వున్నది. అది ఆత్మిక సుఖము కాదు. దాని వలన ఆత్మ వికసింపదు. వారు తలచు సుఖము క్షణభంగురము. అది కాలములకు లోబడియున్నది. వారికి మేము చెప్పదలచుకొన్న విషయమిది. మనము మన కర్మల ద్వారా సంపూర్ణ నిరంతర, సాత్విక, సర్వతోముఖ సుఖకారకమగు ప్రపంచమును రచింపగలిగెదము. దుఃఖమును సమూలముగా నాశనము చేయగలిగెదము.

## నీతి మరియు రీతి

పరమపిత పరమాత్మ శివుడు మాకు కర్మచేయుటకై ఏ నీతిని రీతిని తెలిపియున్నాడో దానిని గ్రహించి ఆచరింపగలిగినచో ఈ జన్మములోనే ఆ కర్మ సుఖసంతోష సాధనమగును. అదే మన జన్మము సార్థకము సఫలీకృతమగుటకు హేతువగును. మనము ఈ రీతిని నీతిని తెలియక కర్మ చేసినచో దానివలన తప్పుపై తప్పు చేయుచునే యుందుము.

ఎవరు వికర్మలను చెత్త కుప్పనుండి బయటకు తొలగదలచి పాత కర్మల ధూళి మరియు ముళ్ళ నుండి విడుదల పొందగోరెదరో, వారికి క్లుప్తముగా మేము కర్మల సారాంశమును ముందుంచు చున్నాము.

# 1. శ్రీమతము అనుసారము కర్మము

ప్రపంచములో అనేక మతములున్నవి. మానవుడు మనస్సు తెలిపినట్లు చేయుచుండును. దీనినే మన్మతము అని అందురు. మానవుడు అపరిపూర్ణుడు. అతని మనస్సు ఒకమారు సరిగా మరియొకమారు తప్పుగా భావించుచుండును. ఎప్పుడునూ తప్పులు లేని అభిప్రాయమునియ్యదు. మానవులు అల్పజ్ఞులు. వారు ఒక సంస్కృతి, ఒక దేశము, ఒక పరిస్థితి, ఒక జాతి, ఒక వాతావరణము, ఒక కుటుంబము అను హద్దులలో బంధింపబడి యుందురు. కావున సంపూర్ణ పక్షపాతరహితముగా, సర్వ నిస్వార్థముగా నుండజాలరు. ప్రతి మానవునికి తనదగు ఒక ప్రత్యేక ప్రపంచముండును. వారికి లోపములు, బలహీనతలు, వికారములు, వికృతులు, పరిస్థితులుండును. శాశ్వతముగా దుఃఖము నుండి, మానసిక ఆందోళన నుండి హెచ్చుతగ్గుల నుండి అధికమింపగల నిశ్చల స్థితిని కలిగింపలేదు.

మన్మతముతో స్నేహితులు, సంబంధీకులు, చుట్టు ప్రక్కల వారితో కలిసి సలహాలు తీసికొందురు. వారి మతమును పరమతమని తెలిపెదరు. ఇతరులు మన పరిస్థితులకు సరియైన సలహాలు యివ్వలేరు. మన యోగ్యతలను, బలహీనతలను ఇతరులు పూర్తిగా తెలిసికొనలేరు. అయినచో వారికి వారి వారి స్వార్థపూరిత సంస్కారములననుసరించు మానసిక స్థితి యుండును. అందు "మన్మతము" లోని తక్కువలు లేక దోషములుండును. కాన ఈ పరమతము మానవుని దుఃఖసాగరము నుండి తొలగించి నిత్యసుఖప్రాప్తిని కూర్చుటకు సమర్థము కాదు. మన్మతము, పరమతము అను రెండునూ మానవ మతములే అయినవి. "మానవుడు తప్పులబొమ్మ" అను సూక్తి దీనిని బట్టి ప్రసిద్ధమైనది.

శాస్త్రమతము, గురుమతములలో కూడా మానవ మతములో నున్న దోషములే యున్నవి. ఫలానా ఫలానా గ్రంథములలోని జ్ఞానము పరమాత్ముని ద్వారా యివ్వబడినదని తెలుపుచుందురు. కాని నిజమునకునిది కూడా మానవుల ద్వారానే యివ్వబడినది. నేడు తమో ప్రధానులైన మానవులు ఇతరులపై ఆధారపడుట చాలా బాగున్నది. శాస్త్రములు మానవరచితములే కావున శాస్త్రకర్తల పేరును వారి వారి గ్రంధములతో కలిపి వ్యవహరింపబడుచున్నది. ఉదాహరణకు "మనుస్మృతి"లో మనువు రామాయణమున "వాల్మీకి" ఇట్లే ఆయా శాస్త్రములలో వాని కర్తల, సంకలన కర్తల పేర్లు, వేదముల అగ్ని, అదిత్య మొదలగు పేర్లు కలిపి చెప్పబడినవి. ఈ శాస్త్రములు, వేదములు, నీతి శాస్త్రములు పరమాత్మ మూలముననే కలిగిన పరమ పవిత్రజ్ఞానమని ఒప్పుకొందుము. అపుడు దానిని కూడా లిఖించినది ఏదేని ఒక మానవుడే కదా. ఆ మానవులను తమ బుద్ధి మేరకు ఎంత తెలిసికొనగలిగిరో అంతే వ్రాసియున్నారు. దాని పైననే వారి ఆలోచన, సంస్కారము, దృష్టికోణము మొదలగునవి ఇమిడి యున్నవి. ఫలానా శాస్త్రములు సాక్షాత్ పరమాత్ముని శబ్దముల వాక్యములున్నవి. వాని అర్ధమును గ్రహించు వారు యథా యోగ్యము, యథా సంస్కారము, యథా భావన యొక్క అర్థమే తీసికొనెదరు కదా అను ప్రశ్న ఉదయించును. అందులకే నేడు ఒకే శాస్త్రమునకు అనేక విభజనలు, వ్యాఖ్యలు మొదలగునవి లభించుచున్నవి. వానిపై ఆధారపడి ఎన్నో అభిప్రాయభేదములున్నవి. కాబట్టి ఇవి కూడా చివరకు మానవ మతములే అగుచున్నవి. మన జీవితకాలములోనే స్వయం పరమాత్ముడు వచ్చి ఆజ్ఞానమివ్వలేదు? పరమాత్ముడు జ్ఞాన శిరోమణి బ్రహ్మ మరియు సరస్వతి లేక Adam & Eve కూడ ఇవ్వలేదు. అప్పుడు మనము దేనిని సత్యమని తలచెదము. నేటి పరిస్థితిలో తదనుసారమెట్లు నడచుకొందుము. మనకు కర్మ యెట్లు చేయవలెనని ఎవరు తెలిపెదరు. ఈ ప్రశ్నకు సమాధానమేమి?

పైన మేము అనేక ప్రకారములైన మతములను వ్యాఖ్యానించినాము. ఎందులకనగా మీరు భ్రాంతిలోనున్నారు. మీకు పరిపూర్ణ కళ్యాణము జరుగదు అని హెచ్చరించుటకే. భగవద్గీతను తీసికొనుడు. ఆదిశంకరాచార్యులు దానిని "నివృత్తి పరమైన శాస్త్రము"గా తెలిపినాడు. అనగా జ్ఞానమును పొంది కర్మత్యాగ ప్రేరణనొసగు శాస్త్రముగా తెలిపినాడు. లోకమాన్యతిలక్ "కర్మయోగశాస్త్రమని" తెలిపినాడు. శంకరాచార్యులు గీతకు వ్యాఖ్యచేసిరి. ఇది వల్లభాచార్యులు మధ్వాచార్యులు, నింబకాచార్యులు మొదలగువారి వ్యాఖ్యకు కొంత వేరుగా నున్నది. ఒకవేళ మీరు గీతను భగవంతుని వాక్యములని ఒప్పుకొన్ననూ మీరే అర్ధముతో ఏ దృష్టికోణమున దానిని నమ్మెదరో అది అట్లే అందఱిచే గౌరవింపబడుటకుగల కొలబద్దయేమి?

ఇన్ని కారణముల వలన మనము జన్మ జన్మాంతరములుగా మానవ మతములో నడుచుకొనుచు వచ్చినామని తెలియుచున్నది. ఈ శాస్త్రములు వాని వ్యాఖ్యలు అన్నియూ ఈశ్వరీయ మతాను సారముగానే యున్న యెడల ఇదివరకే మన కళ్యాణము జరిగి యుండెడిది. నేటి ప్రపంచము స్వర్గముగా సుఖశాంతులతో నిండియుండెడిది. కానీ నేటి ప్రపంచము రోగము, శోకము, అశాంతితో నిండియున్నది. ఇవి నానాటికి ఇంకా ఎక్కువ అగుచున్నవి. కావున మనము నిశ్చయాత్మక బుద్ధితో ఈ వేదశాస్త్రములనన్నిటిని వదలి ఒక పరమాత్మనే ఆశ్రయించుట ఆవశ్యకము. పరమాత్ముడు జ్ఞాన సాగరుడు, శాంతి సముద్రుడు, ఆనందనిలయుడు, ప్రేమసాగరుడు, పతితపావనుడు, దుఃఖము తొలగించి సుఖము నొసగువాడు. కేవలము అతని ద్వారా ఒసగబడిన జ్ఞానమే మానవుని పతితుల నుండి పావనులుగా, మానవులనుండి దేవతలుగా, నరుల నుండి నారాయణునిగా చేయును. మనలను శాంతి సుఖసంపన్నులుగా చేయును. మనము అతని మతము మీదనే నడచుకొనవలెను. అతని మతమునకే "శ్రీమతమని" పేరు.

మనము శ్రీమతానుసారముగా కర్మ చేయవలెను. పరమాత్మ మన అందరి జన్మల పుట్టు పూర్వోత్తరములు తెలిసినవాడు. కావున అతని ద్వారా తెలుపబడిన మార్గమే మనకు శ్రేయస్కరము. ప్రజాపిత బ్రహ్మ ద్వారా పరమాత్ముడు వినిపించిన జ్ఞానమురళిని మనము ప్రతిరోజు అధ్యయనము చేయవలెను. అతని ఆదేశము ద్వారా తెరువబడిన కేంద్రములకు మనము ప్రతిరోజు వెళ్ళి మురళిని విని ధారణ చేయవలెను. అతడొసగు జ్ఞాన మురళిలో మన సమస్త సమస్యల నివారణకు తగు వుపాయము లున్నవి. మన కొఱకు పూర్తి కర్మ సంగ్రహము యివ్వబడినది. దానిలో సాక్షాత్ పరమాత్ముని వాక్యములున్నవి. అవి మనకు కర్తవ్యబోధ చేయును. స్వయం ప్రజాపిత బ్రహ్మకూడ మురళిలో తెలుపబడిన మహావాక్యముల అనుసరించి ధారణ చేసి తన జీవనమును శ్రేష్ఠముగా చేసికొన్నాడు. అతని కర్మలను ఆదర్శముగా నుంచుకొని మనము కూడా కర్మచేయవలెను. దీనివలన మన కర్మలలో తప్పు, చింత, మానసిక అలజడి యుండవు.

# VI. పవిత్ర ప్రవృత్తి

కర్మలగతి తెలిసిన పరమపిత పరమాత్మ శివుడు మా ప్రవృత్తిని పవిత్రము గావించుకొనుటకు, అమూల్యములైన సాధనములు (ప్రజాపిత బ్రహ్మ ద్వారా పరమపిత పరమాత్మ శివుడు వినిపించు మహావాక్యములు) తెలిపియున్నాడు. మేము ప్రతిరోజు "జ్ఞాన మురళి"ని విని మా సంస్కారములను పవిత్రముగా చేసికొనుటకు మరియు మా కర్మలను పవిత్రముగా గావించుకొనుటకు అనేకము లైన విధానములను నేర్చుకొని అవలంభించుచున్నాము. జన్మ జన్మాంతరములనుండి మాయ లేక వికారముల సంకెళ్ళలో చిక్కుకొని యున్న మేమిప్పుడు వానిని త్రెంచుకొని విడుదల పొందుటకు మార్గమును వెదకుచుండగా దయాళువైన పరమపిత ప్రబోధముచే

మేము అంధకారము నుండి బయటపడి ప్రకాశమును, అశాంతి నుండి విడివడు శాంతి మార్గమును పొంది పురోగమింప గలుగుచున్నాము.

## ఎట్టి లక్ష్యమో అట్టి లక్షణము - ఎట్టి చిత్రమో అట్టి చరిత్ర

మన ప్రవృత్తిని పవిత్రము గావించుకొనుటకు ముందు పరమపిత పరమాత్మ శివుడు పవిత్ర లక్ష్యమొసగి యున్నాడు. పవిత్ర లక్ష్యమును ముందుంచుకొన్నపుడే పవిత్ర లక్షణములు కలుగును. శివబాబా మనయందరి ముందు సర్వగుణ సంపన్నులు, షోడశ కళా సంపూర్ణులు, పరిపూర్ణ నిర్వికారులు. మర్యాదాపురుషోత్తములు, సంపూర్ణ అహింసకులగుటకు లక్ష్యముంచినాడు. ఈ ప్రపంచములో వికారములు, అవగుణములుండుట సహజము. ఈ లోకములో నవనాగరికులెందరిని చూచినను వారిలో ఏదేని ఒక అవగుణము, ఏదేని వికారముండి తీరును. కావున తప్పులు ప్రతి మానవుడు చేయును అని మనము అనుకొనుచు వచ్చితిమి. ఇది మనకు సరిగా తెలియనపుడే యుగపు నరనారీలను చూచినను మనమిట్టి ధారణయే యొనర్చితిమి. ఇది కలియుగము. ఇట్టి నరనారిల కారణముగా దీనిని నికృష్ట యుగమని పిలువవలెను. ఇది మానవుని పతనావస్థ అయినది. ఎవరు అన్ని ప్రాణులలో శ్రేష్ఠులు Best of the creation అని తెలుపబడుదురో వారు ప్రత్యేకులయినారు. అట్టి ప్రత్యేక లక్షణములు కలవారే "కృతయుగము" "దేవ యుగము" "సత్యయుగము" వారని పిలువబడెదరు. నేటి మానవులు దేవతా పదవి నుండి దిగజారి పోయినారు. వారు మానవుల నుండి కూడ దిగజారి పశువులవలె హింసాప్రవృత్తి కలవారయనారు. చీటికి మాటికి కోపగించుకొని కేవలము ఇంద్రియ సుఖముల కొఱకై జీవనము గడుపుచున్నారు.

పరమపిత పరమాత్మ శివుడు మా ముందర సంపూర్ణ నరనారాయణుల చిత్రములనుంచినాడు. వీనినే భారతదేశములో శ్రీలక్ష్మి, శ్రీనారాయణుడు లేక దేవీ దేవతలు (Man God Woman Goddess) అని పిలుతురు. అట్టి సంపూర్ణ పవిత్ర ప్రవృత్తిగల స్థితిని పొందు పురుషార్థ జీవనాదర్శమూర్తులను కూడా పరమపిత పరమాత్మ సృష్టి ఆదిపిత బ్రహ్మ, ఆదిమాత జగదంబ సరస్వతులను మనముందుంచినాడు. ఇపుడు ఉన్నత కర్మల చిత్రము మన ముందున్నది. కావున మనము చరిత్రవంతులగుట సులభతరము. "ఎట్టి లక్ష్యమో అట్టి లక్షణము" మరియు "ఎట్టి చిత్రమో అట్టి చరిత్ర" అని గుర్తించి దీనిని మనముందుంచి పరమపిత పరమాత్మ శివుడు మనము సరిగా నడుచుటకే కర్మల రహస్యమును తెలిపి దానివలన నొక విస్పష్టమార్గము నేర్పఱచినారు.

## ఈ సృష్టి అను నాటకరంగములో మనము నటీనటులము

మానవసృష్టి ఒక నాటకము. మానవ ఆత్మలు పరంధామము నండి (బ్రహ్మలోకము) ఈ బృహత్ నాటకరంగముపై పాత్రధారులై అభినయించుటకు వచ్చినవి. మనమే ఆ పాత్రలము. మనము పాత్రానుసారముగా జన్మ జన్మాంతరములు శరీరరూప వస్త్రధారణ చేసినాము. నాటకములో రాజుపాత్ర వేయు వ్యక్తి తన బుద్ధిలో నేను నిజముగా రాజును కాను సాధారణ వ్యక్తినే, కాని యీ పాత్ర వేయునపుడు మాత్రమే రాజును. ఇక పాత్రధారిణి రాణి అయినది అని భావించును. ఇట్లే నాటకములోని ప్రతి పాత్రధారి ఆ నాటకము పూర్తియైన తరువాత మరల మొదటిలాగుననే అయిపోయెదరు. వారు నాటకములో జరుగు గెలుపు ఓటమిని ఒక అభినయ మాత్రమగు ఆటగా తెలిసికొనెదరు. నాటకములో కలుగు చింతాజనకములు

మరియు భయానకములగు స్థితుల నుండి వారు తమ జీవనమును దుఃఖమయముగా చేసికొనరు. సరిగా ఇదే ప్రకారముగా పరమపిత పరమాత్మ శివుడు మాకు శిక్షణ నొసగినాడు. మనమీ సృష్టి రూప విరాట్ నాటకములో పాత్రధారులమైతిమి. ఇందు కలుగు సుఖ, దుఃఖ పరిస్థితుల నుండి మన జీవనమును దుఃఖమయము చేసికొనకూడదు. వాటిని ఆటలోని ఒక భాగముగా తలచి వెంటనే వాని నుండి దూరమై స్వస్థితిలో నుండవలెను. స్వస్వరూపములో నుండుటకు యిది ఒక మంచి యుక్తి అయినది. దుఃఖము అశాంతి నుండి విడుదల పొందుటకిది ఒక అద్వితీయమైన మార్గము. దీనిని అనుసరించుట వలన మానవునికి అకర్మణ్యత్వము (కర్మ చేయకుండుట) అను దోషము తగలదు. వారు సోమరితనమునకు వశీభూతులు కారు. వారు అర్జునుని వలె కర్మరూపమగు ధనుర్బాణములను వదలి "కింక ర్తవ్యతా విమూఢులై" (What to do and What not to do) మోహ విషాద తరంగములలో కొట్టుమిట్టాడరు. వికర్మ చేసి దుఃఖమునకు భాగస్థులుకారు. వారు పాత్రధారుల వలె తమ పాత్రను ఎంతో రస వత్తరముగా కౌశలముగా నిర్వహింతురు. వారు పాత్రధారుల వలె హావభావములను ప్రకటించినను దానినుండి వేరుగనే యుండెదరు. భిక్షగాని పాత్ర వేయుచున్నను వారు స్వస్వరూప స్థితిలో యుండెదరు.

నాటకములో ప్రతి అభినేత, అభినేత్రి తన యోగ్యతాను సారముగా కథా ప్రణాళిక ప్రకారము తమ అభినయము చూపుదురు. అట్లే ఈ బృహద్ సృష్టి నాటకములో మనము కల్పకల్పాంతములు మన మన సమర్థతలను బట్టి యోగ్యతానుసారముగనే యే పాత్రలు వేసినామో వానినే మనము ప్రతి కల్పములో మరల మరల పునరావృత్తి చేయుచున్నాను. అవి రచితమైన కథ ప్రకారము మనము పాత్ర ధరించుచున్నాము. ఇపుడు మన జీవనములో ఏది జరిగినదో అది పూర్వ కల్పములో కూడా జరిగినది. కథ అదే అయినది. నటులు కూడా మనమే అయియున్నాము. సృష్టికూడా అదే అయినది.

సమయము కూడా అదే అయినది. మనముందర ఎట్టి విషమ పరిస్థితి ఎదురైనను తడబడకూడదు. ఇది నాటకము "This is there in the world drama" యిట్లు తెలిసికొని మనము స్వస్వరూప స్థితిలో (ఆత్మస్థితిలో) వుండవలెను. మన కర్మలను అనుసరించియే యీ నాటకము తయారైనది. మనము చేసిన కర్మల ఖాతా మన ముందుకు వచ్చినపుడు భయపడుట గాని లేక ఆందోళన చెందవలసిన అవసరముగాని లేదు. ఆ పాత్ర కూడ కర్మము- పరిణామము అను శృంఖలమున బంధింపబడినది. కాని మఱియొక క్షణములో నింకొక దృశ్యమునకు స్థానమిచ్చును. ఈ వర్తమాన దృశ్యము సదా యుండునది కాదు. భావినాటకము లేక చేసి పెట్టబడినదే జరుగుచున్నది. ఇట్లు తలచి మనము మనశ్శాంతికి భంగము కలిగించుకొనరాదు.

నాటకములో ప్రతి వ్యక్తికి వారి వారి పాత్రలుండును. ఒకరు గాయకుడైనచో, మరొకరు మంత్రి, ఒకరు నాయకుడైనచో మరొకరు నియంత. ఇందొకరిని చూచి మరొకరు ఈర్ష్య పడవలసిన పనిలేదు. ప్రతి యొక్కరు తమ తమ పాత్రలను అభినయించవలసియే యున్నది. నాటకములో భిన్నత్వముండుట స్వాభావికము. భిన్నత్వము లేకున్న నాటకములో రుచియే యుండదు. ఆనందము, రూపములో మార్పు, విభిన్నత్వము, స్థితి పరివర్తన కలిగినదే నాటకము. నాటకములో హాస్యము, వైరము, శాంతము మొదలగు అన్ని రసము లుండవలెను. లేకున్న అది నీరసము, కళావిహీనమై, విసుగు కలిగించును. ఈ సత్యమును తెలిసికొన్న చాలును. మఱియొక పాత్రను ఎఱిచి ఈర్ష్యపడుట తన చితిమీద తాను కూర్చొనుటయే. ఈర్ష్యపడుటకు బదులు పరుగుతీయుట జ్ఞానోచితము. అపుడు మనము ప్రసన్నచిత్తులమై యుండెదము.

# ఇప్పుడింటికి మరల వెళ్ళవలెను సత్యయుగ సృష్టిలోనికి రావలయును

ప్రతి కార్యము సరియైన సమయములో సరియైన విధముగా చేసిన బాగుండును. నేటి మానవులు కాలెండరు, గడియారముల సహాయముతో తమ సమయమును గడిపి వేయుచున్నారు. అమృత వేళలో తాజాతనము, శాంతి, సాత్వికత అలలుండును. అవి మానవుని తాజాగా, శీతలముగా, మనోవాంఛిత కర్మలలో ప్రసన్నముగా నుండునట్లు చేయును. మధ్యాహ్నసమయ వాతావరణము మఱియొక రీతిగా నుండును. అందువలన యోగాభ్యాసమును ప్రాతఃకాలముననే చేయుట మంచిది. అట్లు చేసినచో అది సత్వరపరిపూర్ణ ఫలసిద్ధిని కలిగించును.

ఇరువదినాలుగు గంటలు గల ఒక రోజులో పగలు రాత్రి గలవు. అట్లే కల్పమను గడియారములో పగలు, రాత్రులున్నవి. ఆత్మలు ఈ సృష్టి నాటకములో వచ్చుటకు ముందు, అంతములో ఈ నాటక రంగము నుండి తిరిగి యింటికి వెళ్ళుటకు సమయమైనది. ఆ దృష్టికోణములో వర్తమాన సమయము కలియుగాంతము, సత్యయుగము ఆది యొక్క సంగమయుగము. ఇదియే బ్రహ్మ రాత్రి యొక్క అంతము. బ్రహ్మపగలు ఆరంభమైన సంధికాలమైనది. దీనినే "అమృతవేళ" లేక "బ్రహ్మ ముహూర్తమని" అందురు. ఈ సమయము యోగాభ్యాసమునకు సర్వశ్రేష్ఠమైనది. ఈ సమయము లోనే పరమపిత పరమాత్మ శివుడు ప్రజాపిత బ్రహ్మ ద్వారా మానవాత్మ లకు ఈశ్వరీయ జ్ఞానము యొక్క శిక్షణ నొసగి సహజ రాజ యోగమును నేర్పించును. ఈ రాత్రి యొక్క అంతిమ సమయము నందే యోగాభ్యాస ఫలస్వరూపముగా సృష్టి పూర్తిగా వినాశనమై అన్ని ఆత్మలు పరంధామము లేక బ్రహ్మలోకమునకు మరలి వెళ్ళును. మనము ఇంటికి మరలి వెళ్ళవలెను. ఈ స్మృతిలో

"మనబుద్ధి లంగరును" ఈ ప్రపంచమను ఒడ్డు నుండి తీసి వేయవలెను. అపుడు మన జీవన నౌక పరంధామము వైపు పయనించును. ఈ అలజడి లేని శాంతివృత్తి మన పురుషార్థమునకు మిక్కిలి అవసరము. మనము ఎక్కడికైనా వెళ్ళదలచినచో మన మనోరూపనేత్రములు గురిపైన కేంద్రీకరింపబడును. అతని చేతులు యాత్రకు సామాగ్రిని సమకూర్చుకొనుటలో మునిగియుండును. అతని బుద్ధి వీడ్కోలు తీసికొను సమయమునకై ఎదురు చూచుచుండును. అట్లే యిపుడు మనము మన యింటికి (పరంధామము) వెళ్ళవలెను. ఈ స్మృతి నుండియే మానవుని మనస్సు పరంధామముపై నిలచును. వైరాగ్యము, అభ్యాసము అను ఈ రెండును యోగములో అత్యావశ్యకములు. ఈ రెండింటి అభ్యాసము వలననే యోగము సహజమగును. అపుడు ఒక స్థానములో మనస్సును స్థిరము చేయుటకు వీలగును.

ఇపుడు పరంధామమునకు వెళ్ళి సత్యయుగ పావన సృష్టిలోకి రావలెను. అక్కడ అశాంతి, మనోవికారముల నామరూపములు లేకుండా యుండునని గ్రహించినపుడు స్వయం దివ్యగుణముల ధారణచేసి, స్వయం పవిత్రులగు పురుషార్ధమందు నిమగ్నులై యుందురు. వారు మానసికమైన అలజడిని అశాంతి కల సంస్కారములను వదలి స్వయం సంపూర్ణశాంతి సంస్కారము కలిగిన వారగుటకు మొదలిడుదురు. వారు కలహక్లేశముల అలవాట్లను తొలగించుకొనుటకు గట్టి ప్రయత్నము చేయుదురు.

ఇక్కడ సంపూర్ణముగా పవిత్రము కాని ఆత్మ యోగాగ్ని నుండి తమ వికర్మలను భస్మము చేసికొనని ఆత్మ, ధర్మరాజపురిలో శిక్ష అనుభవించవలసి వచ్చును. కాన స్వయం పవిత్రము యోగ యుక్తులై 16 కళా సంపూర్ణ దేవతలగుటకు సంపూర్ణ పురుషార్థము గావింపవలెను. ఈ మూడు నాలుగు యుక్తులను ఏ మానవులు తమ జీవితమున పూర్తిగా ఆచరించెదరో వారు వికర్మల నుండి

విడుదల పొందుదురు. "పవిత్రులు కండి, యోగులు కండి" అను ఈశ్వరాజ్ఞ పాలన ద్వారా ఈ ఒక్క జన్మలోనే కాదు నిత్యశాంతి యొక్క వరదానము ప్రాప్తించును.

## యదార్థ కర్మము

కర్మ చేయు సమయములో వారు ఎందుకట్లు చేయుచున్నారను భావము స్పష్టము కావలయును. జన్మజన్మాంతరములుగా మానవులు వారి లౌకిక సంబంధీకుల కొఱకు కర్మలు చేయుచూ వచ్చినారు. ఇపుడు కూడా "ఏమి చేయుదును, పిల్లలు, పాపలు కలవాడను, ఇట్లు చేయవలసియే వచ్చును" అని ప్రతి మాటలోను చెప్పెదరు. వారు తమ పుత్ర కళత్ర దేహగేహముల కొఱకే కర్మ చేయుదురు. కర్మ చేయుటలోనిది తుచ్ఛమైన మార్గము. దీని వలననే మానవునికి బంధము, అశాంతి కలుగుచున్నది. ఇట్లు కాక ఇపుడు పరమపిత పరమాత్మ శివుడు ప్రజాపిత బ్రహ్మ, ద్వారా అవినాశీ రుద్రజ్ఞాన యజ్ఞమును రచించినాడు. కాన నేను దానికొఱకు కర్మ చేయుచున్నాను అని తలచి కర్మ చేయవలెను. దీని వలన వారి మనస్సులో మానవులకు బదులు స్వయముగా భగవంతుడే ముందుకు వచ్చును. వారి మనస్సులందు త్యాగము మరియు సేవా భావమే యుండును. వారికి లౌకిక మమత్వముండదు. అందువలన అశాంతి కలుగదు.

కర్మచేయు సమయములో మానవులందు బాలకుడు నుండి మాలికుడు అనునది స్మృతిలో నుండవలెను. అనగా నేను శివబాబాకు పిల్లవాడనైతిని. ప్రభువు పరమాత్మయయ్యెనను స్మృతియునుండ వలెను. ఈ స్మృతి వలననే పరమపిత పరమాత్మను సదా సహాయోగిగా భావింపవచ్చును. అపుడతనిలో బాలకునివలె సరళత తేలికతనము అధిపతివలె బాధ్యత కూడా నుండును.

# VII. కర్మల గుహ్యగతి

హేవత్సా! కర్మ యొక్క గతి అతి రహస్యమైనది. దానిని పండితులు, విద్వాంసులు కూడా తెలిసికొనలేరు. నీవు కర్మగతి యొక్క జ్ఞానమును నా వలన పొందుము అని గీతావాక్యము. కర్మకు అధీనులైన మానవులు కర్మ యొక్క గుహ్యగతిని వారి వారి యత్నముల నుండి యెట్లు గ్రహింపగలరు?

పరమపిత పరమాత్మ శివుడు మాకు యీ చతుర్విధ విషయ పరిజ్ఞానమును తెలిపియున్నాడు. "హేవత్సా! సృష్టియొక్క ఆదిమధ్యంతముల జ్ఞానమును నేనే తెలుపగలను. మానవులెంత దార్శనికులు, వైజ్ఞానికులైనను ఈ జ్ఞానమును తెలుపలేరు. ఏలనన వారు స్వయం జనన మరణ చక్రములో పరిభ్రమించుచుందురు." సత్య, త్రేతా, ద్వాపర, కలియుగ, సంగమయుగముల యే జ్ఞానమును శివ పరమాత్ముడు ప్రజాపిత బ్రహ్మ ద్వారా తెలిపియున్నాడో అది తక్కిన ఏ యితర శాస్త్రములందును వర్ణింపబడలేదు. దానిని మేము అనుభవపూర్వకముగా తెలుపుచున్నాము. ఏ గురువుకాని సన్యాసికాని ఆ సత్య జ్ఞానము నొసంగలేడు. మానవులకు తమ పూర్వజన్మల యొక్క ఆది మధ్యాంతముల జ్ఞానము తెలియదు.

పరమపిత పరమాత్మ తెలపుచున్నాడు "నేను ఏ విధముగా నున్నాను, నా నివాసస్థానమేది, అది కూడా నేను స్వయముగా అవతరించియే తెలిపెదను" లౌకికముగా తండ్రి తన సంతానమునకు పరిచయమొసగినట్లు ఆత్మస్వరూపులగు వత్సలకు పరమాత్ముడు తన పరిచయమును స్వయముగనే యిచ్చును. ఋషులు, మునులు పరమాత్ముని గురించి "నేతి-నేతి" అని తెలుపుచూ వచ్చినారు. వారు పరమాత్ముని గురించి యిదమిత్థమైన జ్ఞానమును అనగా పరమాత్ముడిట్టి స్వరూపము గలవాడని తెలుపలేదు. పరమాత్ముని దివ్యచక్షువిధాత, జ్ఞానచక్షువిధాత అని తెలిపెదరు. అతడే దివ్యబుద్ధి

మరియు దివ్య సాక్షాత్కారము చేయించి తన బిడ్డలకు నిజ స్వరూపమును తెలుపును.

మానవులెపుడు పరమపిత పరమాత్మ యొక్క యథాసత్య పరిచయ మొసగలేరో యింక వారు వాస్తవిక యోగము యొక్క శిక్షణ నెట్లు ఒసగగలరు? మానవులు స్వయముగా దేహాభిమానులై యున్నప్పుడు యితరులకు ఆత్మ స్వరూపానుభవము నెట్లు స్థిరముగా కలిగించగలరు. ఇక ఆ మానవులు పరమాత్ముని ద్వారా నేర్వబడిన ఆది సనాతన రాజయోగమునే మరచిపోవుదురు. పరమాత్ముడు గీతలో కూడా నిట్లు తెలిపియున్నాడు. "హేవత్సా! ఈ యోగము లోపించినపుడు నేను అవతరించి శిక్షణ నొసగెదను."

భగవంతుడీ వాక్యమును కూడ తెలిపియున్నాడు. "కర్మల గతి చాల సూక్ష్మము మరియు గుహ్యమైనది. ఇది మానవులకు తెలియదు. కర్మ, అకర్మ, వికర్మ గతిని నీవు నా వలన గ్రహింపుము." కర్మల భేదమును మానవులు శాస్త్రములలో తెలిపినారు. "క్రియా మానకర్మ" సంచితకర్మ" "ప్రారబ్ధకర్మ" "సత్కర్మ" "వికర్మ" "కుకర్మ" మొదలగునవి వాని పరిభాషలు. శాస్త్రములలో వీనికి విస్తృత వ్యాఖ్యలున్నవి. కర్మల గురించి విధి మరియు నిషేధము అనగా ఏమి చేయవలయును, ఏమి చేయకూడదో చెప్పబడియున్నవి. ధర్మ శాస్త్రములలో విధి నిషేధములను గూర్చి విస్పష్టముగా చర్చింపబడి యున్నదికదా అని ప్రశ్న ఉదయించును. అయితే పరమాత్ముడు తనకు తానై అవతరించి మనకు "కర్త "కర్మ" "క్షేత్రము" "క్షేత్రజ్ఞుడు" "కర్మేంద్రియములు" "కర్మఫలము" మొదలగు వానిని గుఱించి సరియైన అర్థమును తెలుపును. అందువలన పరమాత్ముని మహావాక్యమైనది. "పండితులు కూడా ఈ విషయములో విమోహితులై అంధకారమగ్నులగుచున్నారు."

పరమాత్మ శివుడు ప్రజాపిత బ్రహ్మద్వారా కర్మ, కర్మగతి, నిషేధముల గుఱించి యొసగిన జ్ఞాన సర్వస్వమునీ గ్రంధములో లిపి బద్ధము గావించుటకు వీలుకాదు. భగవానుడు కర్మల విషయములో చాలా మర్యాదలు తెలిపినాడు. అవి అందరి నుద్దేశింపబడినవి. వ్యక్తిగత రూపములో స్థితి మరియు పరిస్థితి అనుసరించి కూడా కర్మగతిలోని విభిన్న మార్గములను చూపినాడు. దాని సారము నిక్కడ రెండు శీర్షికలలో పొందుపరచుచున్నాము. దానిలో మొదటిది వ్యక్తిగత పురుషార్థము లేక సాధనకు సంబంధించినది. అనగా తన లక్ష్యమునకై పురుషార్థము చేయుట, మానవుల నుండి దేవతలగుట, మోక్షము, ముక్తి, జీవన్ముక్తి, మరియు కైవల్యప్రాప్తి మొదలగునవి. ఇక రెండవది ప్రపంచములో జరుగుచున్న విభిన్న ప్రకారములైన కర్మల గుఱించి పరిజ్ఞానము. ఈ రెండింటిని గుఱించి అత్యంత సంక్షిప్తముగ షోడశ జ్ఞానబిందువులను వివరించినాము. వీనిని తెలిసికొని తదనుసారముగా కర్మచేయుట వలన మానవులు పదునారు కళలలో పరిపూర్ణులు కాగలరు.

## వ్యక్తిగత పురుషార్థము

మానవులు స్వయం పవిత్రులు, శ్రేష్ఠులు, దివ్యగుణ సంపన్నులగుటకు పురుషార్థపరులు కావలెను. వానిలో ఒకటి దానపుణ్యము. దానినే ముసల్మానులు 'జకాత్' అనియు, క్రిష్టియనులు చారిటీ (Charity) అనియు పిలిచెదరు. రెండవది సేవ. దానినే ముసల్మానులు 'ఖిద్‌మత్‌యెఖిర్క్' అనియు క్రిష్టియనులు (Service of mankind) లేక దయ (Mercy compassion) అనియు తెలుపుదురు. మూడవది సత్సంగము అను దైవిక నియమమును పాటించుట. నాలుగవది వారు పూజ, ప్రార్థన, నమాజు, యజ్ఞము, ఇబాదత్, యోగము, తపస్సు, మొదలగువానిని ఆశ్రయించుట.

ఐదవది సత్యము, అహింస కలిగి నిర్వికార జీవనమును గడుపుటకు ప్రయత్నించుట. ఆరవది యేదైనా తప్పు జరిగినచో దాని కొఱకు పరమాత్మ అల్లా, Lord God సమక్షమున (Confess) క్షమాపణ గోరి తప్పుచేసితినని ఒప్పుకొనుట, అవసరమైనచో దీనినొక వ్రతముగా పాటించి ప్రాయశ్చిత్తము గావించుకొనుటయు నిర్వహింపవలసి యుండును. మేమిక్కడ యీ ఆరింటిని మాత్రమే చర్చించుచు శివబాబా తెలిపిన విషయములను తెలుపుచుంటిమి.

## 1. దాన పుణ్యములు (Charity)

ధార్మికులు ఇతరులకు ఈశ్వరార్పణముగా దానము చేయు ధార్మికులపై పరమాత్మ దయ చూపునని పలువురు నమ్మెదరు. నిర్ధనుల సహాయము కొఱకు క్రిష్టియనుల Salvation army ముసల్మానులు జమాతె ఖుదాయి ఖిత్‌మత్‌గార్ లేక వక్ఫ్ Religious endowments మొదలగునవి చేసినారు. క్రిష్టియనులు క్రిస్‌మస్ దినమునందు పేదవారికి తినుబండారములు, వస్త్రములు, బహుమతుల నొసగెదరు. ముసల్మానులు కూడా రంజాన్ పండుగ నెలలో ఉపవాసములుండి దానమిచ్చెదరు. దానమిచ్చువారిపై అల్లా దయ చూపించునని వారి నమ్మకము. ఇదే విధముగా హిందువులు అనేక పర్వదినములలో మఱి కొన్ని విశేష సందర్భములలో దానములు చేయుదురు. వారు ధర్మశాలలు కట్టించెదరు. చలివేంద్రములు తెరిచెదరు. నిత్యాన్న దానముచేసెదరు. ధన, వస్తు, వస్త్ర దానములు చేసెదరు. ధార్మిక (Religious minded) లేక సామాజిక (Social) వాదులు రక్తదానము, అంగదానము (కన్ను, మూత్రపిండములు) మొదలగునవి కూడా చేయుదురు. లోక కళ్యాణార్థము (Public Charitable) స్థాపించబడిన సంస్థలు ప్రజాహిత కార్యము Philanthropic work) లెన్నో గావించుచున్నారు.

ఇపుడు పరమపిత పరమాత్ముడేయే దానము వలన నెట్టి ప్రాప్తి కలుగునో స్పష్టముగా తెలిపినాడు. ధనము దానము చేయుట వలన ధనవంతుల యిండ్లలో జన్మింతుము. వారికి ధనమును గుఱించి కొదువయుండదు. వైద్యశాలలు తెరచుట వలన తర్వాత జన్మలో రోగరహితులై యుందురు. విద్యాలయములు కట్టించుట వలన తర్వాత జన్మలో విద్యావంతులగుదురు. అన్నదానము చేయుట వలన తర్వాత జన్మలో తిండికి కరువు వుండదు. ఆది మధ్యాంతర ములు తెలిసిన పరమాత్ముడాయా దానముల వలన ఫ. ప్రాప్తిని తెలిపినాడు. కాని ఈ ఫలితము ఎంతో కాలముండదు. దీని వలన మానవులకు సంపూర్ణ సుఖము లభింపదు. ఏలనన వారు సంపూర్ణ పవిత్రులుకారు. అయితే ధన, వస్త్ర, వస్తుదానము లొసగువారు, ఇతరులను దానము మీదనే ఆధారపడునట్లు చేసినచో యికవారి జీవనము కేవలము దానము గ్రహించుట యందే అలవాటయిపోవును. ఈ లెక్కాచారమును కూడా వారు ముగింపు చేసికొనవలసి వచ్చును. దానము తీసికొన్న వారు ఏదో రకముగా బరువు దించుకొనవలసివచ్చును.

పరమపిత పరమాత్మ శివ మతపరముగా సర్వశ్రేష్టమగు దానము గుణదానము. మానవులకు జ్ఞానదాన మొసగినవారు స్వస్వరూపమును, "పరమాత్మని" నిజపరిచయమును తెలిసికొని, వారి జీవనముయొక్క లక్ష్యమును తెలిసికొని మంచి పనులు చేయుటలో నిమగ్నులగుదురు. తత్ఫలముగా వారి భవిష్యత్తు ఉజ్వలమగును. ఈ జ్ఞానదానము కన్న మిగుల గొప్పది యోగ దానము. యోగదానము వలన మనుష్యాత్మ యొక్క సంబంధము స్వయం పరమాత్మునితో నుండును. అప్పుడు వారి జీవనమే మారిపోవును. వారు శాంతిసుఖ సంపన్నులగుదురు. యోగదానము వలన మానవునికి "యోగక్షేమము"లు ప్రాప్తించును. యోగదానము మూలముననే గుణదానము కూడా జరుగును. "యోగము" అనగా వాస్తవమగు సహయోగమే. దీని వలన మానవుని రోగము, భోగము పరిసమాప్తమగును. దుఃఖము, వియోగము అంతమగును.

జ్ఞానమును నేత్రమని కూడా తెలిపెదరు. దీనినే పరమౌషధ మనియు నందురు. ఈ ఔషధ సేవ వలన రోగము, మనోవ్యాకులత తొలగును. జ్ఞానము అమృతధార, సంజీవిని మూలికయైనది. జ్ఞాన దానము నిజమైన అర్థములో (Health centre for body and soul) స్వాస్థ్యకేంద్రము తెరచుటయే. ఇది నేత్రదానము చేయుట వంటిది. దీని వలన మానవులు "స్వస్థితులై" శారీరకారోగ్యమును పొందుదురు. వారికి దివ్యచక్షువు ప్రాప్తించును. జ్ఞానమును "రత్నమని", "ధనమని" కూడా తెలిపెదరు. ఏలనన జ్ఞానము ద్వారా మానవులు నిత్య ధన, ధాన్యభండారములను పొందెదరు. పరమపిత పరమాత్మ శివుడిట్లు తెలిపినాడు. ఈ జ్ఞాన దానము వలననే ప్రజాపిత బ్రహ్మ, జగదంబ సరస్వతి, పూజ్య విశ్వమహారాజు శ్రీనారాయణుడు, విశ్వమహారాణి, శ్రీలక్ష్మి స్వర్గసామ్రాజ్య భాగ్యమును పొందగలిగిరి. వ్యక్తిగతమైన వున్నతి కోరువారీ జ్ఞానమునే దానము చేయువలయునని పరమాత్ముడు తెలిపియున్నాడు. ఈ జ్ఞానమే ఆత్మకు భోజనము, పానీయము లయినవి. జ్ఞానము వలననే ఆత్మలకు శాంతి పిపాస తీరును. ప్రభు సమ్మేళనమను ఆకలి శాంతించును. జ్ఞానదానమే సర్వశ్రేష్టదానము. అదే ఈశ్వరీయ జ్ఞానము. యోగము యొక్క ద్వారము తెరుచుట యనగా దానిని ప్రజ్వలింపచేయు కార్యమునందు త్రికరణశుద్ధిగా సహయోగ మొసగుటయే. ఇట్టి యోగి సర్వశ్రేష్ఠ వ్యక్తి Philanthrophist (తోడి మానవుల హితము కొరకు శ్రమించు వ్యక్తి) అగును. అట్టి లక్ష్యము గల వ్యక్తి మహాదాత, వరదాత, విశ్వకళ్యాణి పరోపకారిగా అగును.

## ౨. సేవ (Social Service)

ప్రపంచములో పలురకముల సేవలున్నవి. ఆ సేవల ముఖ్య లక్ష్యము దుఃఖితులను సుఖవంతుల చేయుటయే. సేవ చేయుట వలన మానవులలో నమ్రత, ఔదార్యము, త్యాగము, కార్యకుశలత,

సహాయోగిత్వము మొదలగు అనేక గుణములు వికసించును. ఈ గుణముల వలననే మానవులకు తమ మహోన్నత కర్తవ్యతా ఫలసిద్ధి లభించును. కావుననే 'సేవలేకున్న ఫలము దొరకదు' అని తెలిపియున్నారు. ఆధ్యాత్మిక విశ్వాసము లేనివారు కూడ పలువురు సమాజ సేవలో నిమగ్నులగుచుందురు. బాలబాలికలకు చక్కని శిక్షణ నొసగుట, మహిళల జీవనమును సముద్ధరించుట, పతిత స్త్రీల కళ్యాణము గావించుట, బలహీన వర్గముల వున్నతి కొఱకు పాటుపడుట, వయోజన విద్యనేర్పుట మొదలగు కార్యములలో ఆ సేవా పరాయణులు మునిగిపోయెదరు. ఆకలిగొన్న వారికి, నిర్ధనులకు, పీడిత ప్రజలకు సరియైన జీవనమార్గమును చూపుట మొదలగు కార్యములు గావింతురు. ఇట్లే ప్రజాహితము కొఱకు ఎన్నెన్నో కార్యములలో తమ సమయము, శక్తి వుపయోగించెదరు.

పరమపిత పరమాత్మ యిట్లు తెలుపుచున్నాడు. నేడు కోట్ల మందికి అసలు తాము ఎవ్వరో తెలియదు. వారు సత్కర్మలతో సాధనలు చేయరు. కావుననే వారికి పరమపిత పరమాత్మ యొక్క పరిచయము తెలియకున్నది. మొట్టమొదటగా నిరక్షరాశ్యులకు జీవన మూల్యము యొక్క ప్రాధమిక పరిజ్ఞానమును కలిగింపవలెను. మానవులకు మానవతాతత్వము అవగతమగునట్లు చేయవలెను. ఈ విషయముకు ముందుగా మంచి అలవాట్లను నేర్పించుట అత్యవసరము. 'అక్షర' పదమునకు వినాశనము కానిది అని అర్ధము. మానవులకు "నాశనముకానిది" ఆత్మ, పరమాత్మ యొక్క జ్ఞానమే. ఈ జ్ఞానము ప్రతి మానవునకు ఆవశ్యకము. ఆత్మ, పరమాత్మల మధ్యగల అవినాశక ప్రీతి సూచకములగు అక్షరములను చదువుట ఆవశ్యకము. భాషాసంబంధములగు అక్షరములను చదువుట మంచిదే కాని దానికి మించినది ఒక మంచి నాగరికుడు లేదా ఒక మంచి మానవుడగు విద్యను చదువుటయే ముఖ్యము. చదువుకొని కూడా మానవులు మోసగాళ్ళు, వ్యసనపరులు, లంచగొండులు, కామాంధులు,

ఇతరులను పతితులుగా చేయువారు, కేవలము జనసంఖ్యను వృద్ధిచేయువారుగా పలువురున్నారు. వీరందరు సమాజమునకు చీడపురుగులే ఇట్టి వారికి ఈశ్వరీయ జ్ఞాన శిక్షణ ద్వారా నైతికాధ్యాత్మిక పాఠములు చదివించుటయే సమాజమునకు వున్నత సేవ. కామ, క్రోధాది వికారములతో పీడింపబడుచున్న ఆత్మలను రోగరహి తులుగా చేయు సేవయే మిగుల శ్రేష్టము, మహోన్నతమైనది. మనస్సునందు వికారములతో పీడింపబడు క్రోధాగ్ని నుండి దుఃఖితులైన ఆత్మకు శాంతి నొసగుటయే ఒక గొప్ప సమాజ సేవ. దీని వలన సమాజములో అన్ని సమస్యలు సమూలముగా అంతమగును. ఆపదలో నుండి దిక్కులేని వారికి అన్నము, వస్త్రములు, మందులు ఇవ్వవలయును. కాని ఈ దుఃఖగ్రస్తమైన ప్రపంచమునుండి బాగుపడుటకు మానవులు సదాచారమును సాత్వికతను పాటింపవలెను. అట్టి సాత్వికతను నేర్చు పాఠములు పఠించి నిత్య సేవా నిమగ్నులైనపుడే సర్వమానవ శాంతి లభించును.

## 3. వేదాధ్యయనము-సత్సంగము-పూజ యోగము-యజ్ఞము

మానవులు తమ ఆత్మోన్నతి కొఱకు పూజ, సత్సంగము, యోగ సాధన, వేదాధ్యయనము, ప్రార్థన మొదలగునవి చేయుదురు. పరమపిత పరమాత్మ శివుడు ఈ యన్నింటి నిజరూపమును తెలిపినాడు. ధార్మిక పుస్తకములు చదువుట, చదివిన దానిని మననము గావించుట మాత్రమే వేదాధ్యయనము కాదు. స్వయంస్థితిలో ధ్యానావస్థితులగుటయే స్వాధ్యాయమగును. ఇదే ప్రకారముగా పరమపిత పరమాత్ముని సత్యజ్ఞానమును పొంది మనస్సును అతని స్మృతిలో సమాహితము చేయుటయే వాస్తవికమగు 'సాధన' అయినది. దీని ద్వారా ఆత్మ పరమాత్మ యొక్క సాంగత్యము లేక సామీప్యము అనుభవమునకు వచ్చును. ఇదే "సత్సంగము" లేక "ఉపాసన"మైనది.

ఈ యోగాగ్నిలో ఆత్మను తపింపచేసి పవిత్రమగుటయే నిజమైన తపస్సు. దీని కొఱకే పరమపిత పరమాత్మ శివుడు మాకు యోగము యొక్క విధులు మరియు సిద్ధులు యొక్క స్పష్టజ్ఞాన మొసగినాడు. ఈ యోగావస్థ యందుండి కర్మచేయుటయే వాస్తవికముగా 'కర్మ యోగము' అయినది. ఆత్మరూప ధర్మములో వుండుటయే "స్వధర్మమును" పాలన చేయుటయైనది. కర్మ చేయుచు పవిత్రముగా నుండుట లేక పవిత్రమైన కర్మలు చేయుటయే ధర్మము (పవిత్రత) మరియు కర్మము యొక్క సమన్వయమయినది. ఇదియే సాధనకు సరియైన విధానమైనది.

పరమపిత పరమాత్మ నిట్లు తెలిపియున్నాడు. స్థూలమైన అగ్నిలో వస్తువులను హోమము చేయుట 'యజ్ఞము' కాదు. 'జ్ఞానాగ్ని'లేక 'యోగాగ్ని'ని ప్రజ్వలితము చేసి అందు కామమును స్వాహాయొనరించి మన మనోవికారములనన్నింటిని ఆహుతి చేయుటయే వాస్తవిక 'జ్ఞానయజ్ఞము', 'అశ్వమేధ యజ్ఞము' లేక రుద్రయజ్ఞ మగుచున్నది. దాని ద్వారానే విశ్వశాంతి స్థాపనలో మనము కూడా యోగదానము చేయవచ్చును. వాతావరణమును సంపూర్ణ పవిత్రముగా చేయవచ్చును. ఇట్లే నిజమైన తపస్సు, నమాజు, పూజ (Prayer) మనము పరమాత్ముని ముందు తలవంచుట కాదు అతనిని మహిమాన్వితునిగ భావింపలేక స్వయం పతితులు వికారులగుటకాదు. పరమాత్ముని శ్రేష్ఠగుణములను ధారణచేసి స్వయం శ్రేష్ఠులు లేక మహిమకు యోగ్యులు, పూజ్యులు పవిత్రులగుటయే నిజముగా పరమాత్ముని మహిమల గ్రహించుట యగును. కాని మనకు ప్రార్థనలు చేయుచు భగవంతుని యాచించుట అలవాటయి పోవుచున్నది. మనము అపవిత్రతను పూర్ణ దృఢత్వముతో వదలిపెట్టము. ఈ బలహీనత వలన మరియు మనలను మనము నిందించుకొను అలవాటు మూలమున మనలో పూర్ణపవిత్రత

నెలకొనదు. మనము సంపూర్ణులగుటకు ఇది ఒక అడ్డంకియగును. మన మనస్సులోని మాట పరమాత్మని ముందుంచుట ఉచితము. పరమాత్ముని గుణగానము మంచిదే. కాని మన నీచత్వమును గానము చేయుచుండుట, స్వయముగా ప్రతిదినము నేను కామిని క్రోధిని అని తెలుపుట మహాదోషము. యోగమే వాస్తవికమైన తపస్సు, ఉపాసన, సాధన, సంధ్య అగుచున్నది. దాని నుండియే మన పూర్తి వికాసము కలుగును.

## 4. సత్యము-అహింస-నిర్వికార జీవనము

మనము పలికెడి వాక్యము సత్యముగా, ప్రియముగా, హితకరముగా నుండవలెను. మన కర్మలవలన నెవరికినీ హాని జరుగ కూడదు. మనమితరులకు దుఃఖము కలిగింపరాదు. మన జీవనము నిర్వికారముగా నుండవలెనని అందరు ఒప్పుకొనెదరు. కాని ప్రజలు తెలిసి తెలియక గ్రంథములు చదివి దానిలో తెలిపిన ఆత్మ, పరమాత్మ, సృష్టిని గురించి తెలిపిన జ్ఞానము అసత్యమైనదనియు తాము నిర్వికారులై యుండవలెననియు తెలిపెదరు. ఇన్ని చెప్పియు నితరులపై క్రోధమును పూనకయుండలేరు. మోహము లేక గృహస్థా శ్రమమును నిర్వహింపలేరు. లోభము లేకుండా సంపాదన చేయలేరు. అహంకారము లేక వ్యక్తి ప్రభావశాలి Impressive Personality కాలేడు. కామవాసన ననుభవింపక వారి మనస్సు ఒప్పుకొనదు. వారు వికారులై యుందురు. అయినచో పరమపిత పరమాత్మ శివుడు ఇట్లు తెలిపినాడు. "పవిత్రత" లేక "నిర్వికారత" యొక్క అర్థము సంపూర్ణ పవిత్రతయే. వారములో ఒకమారు సిగరెట్ త్రాగువారిని కూడా పొగత్రాగువాడనియే (Smoker) పిలిచెదరు అట్లే కొద్ది వికారములున్న మానవుడు కూడా వికారి యనియే పిలువబడును. శివబాబా మాకు పూర్తిగా నిర్వికారులగు లక్ష్యమొసగి మార్గమును చూపినారు.

బ్రహ్మచర్య వ్రతమే సంపూర్ణమైన అహింసయైనదని తెలిపినాడు. కామమునకు లోబడుటయే జీవఘాతము చేసికొనుట, అదియే హింసకు మూలము. వికారకారకములగు గ్రంథములను చదివి "ఆత్మయే పరమాత్మ" ఆత్మనిర్లేపము, శ్రీకృష్ణునికి 16108 పట్టపు రాణులుండిరి, వారినుండి 161080 సంతానము కలిగిరి. బ్రహ్మ సర్వస్వతిని మోహించినాడు మొదలగునవి నమ్మి యితరులకు తెలుపుట అసత్యమును విశ్వసించుట మరియు అసత్యమును పలుకుటయే, పుణ్యాత్మల నిందచేయుట, వారిపై కళంకము నాపాదించుట పాపమును మూట కట్టుకొనుటయే.

ఈ ప్రకారముగా పరమపిత పరమాత్మ శివుడు మా ఆత్మోన్నతి కొఱకు కర్మలు వాని గతి గుఱించి నూతన పరిచయ మొసగినాడు. మొదట యెవరు కూడా దానము, యజ్ఞము, యాత్ర, యోగము, సత్సంగము, అహింస మొదలగు కర్మలకు నిట్టి వ్యాఖ్యచేసి యుండలేదు.

# 5. తప్పుచేసినపుడు ప్రాయశ్చిత్తము మరియు వ్రతము మొదలగునవి

భక్తులేదేని పాపము కాని, తప్పుకాని వికర్మకాని వారినుండి జరిగిపోయిన వుపవాసవ్రతములు చేసి స్వయం శిక్షించుకొందురు. గంగాస్నానం చేయుదురు. తీర్థయాత్రలు చేయుదురు. మౌన వ్రతమును పాటించెదరు. పరమపిత పరమాత్మ శివుడు తెలిపినాడు. మరల ఆ తప్పు, వికర్మ, పాపము చేయకుండ ప్రతిజ్ఞ చేయుట మరియు దృఢధారణయే నిజమైన వ్రతము. ఈశ్వరీయజ్ఞానము యొక్క అధ్యయనము, శ్రవణమే వాస్తవిక గంగాస్నానమైనది, దాని నుండియే ఆత్మ పవిత్రమగును. మనస్సు ద్వారా పరమాత్ముని

సమీపించు పురుషార్థమే నిజమైన యాత్రయైనది. మనస్సును తీర్థ స్వరూపము (పావనకారి) పరమాత్మని స్మృతిలో స్థితి చేయుట, అతని గుణములతో జోడించుటయే వాస్తవిక తీర్థయాత్ర చేయుట. వ్యర్థములు వికారములయిన సంకల్పములను శాంతింపజేయుటయే మనస్సుయొక్క నిజమైన మౌనము. ఈ ప్రకారముగా మనస్సు రెండవమారు తప్పు చేయకుండా నిలుపుటయే నిజమైన ప్రాయశ్చిత్తము. పరమాత్మని తోడు కూర్చొను యోగాభ్యాసమే నిజమైన "ఉపవాస"మైనది. ఈ ఉపవాసముతో మనస్సుకు చెడు సంకల్పములను ఆహారము లభింపదు. చెడు సంస్కారములు బలహీనములగుటవలన చెడు అలవాట్లను వదలి వేయదురు.

ఈ ప్రకారముగా తమ కర్మలను ఆధీనములో నుంచుకొను వ్యక్తి సదా తనను తాను ఉన్నతంగా చేసికొనుటకు ధ్యాసవుంచును. అతడితరుల అవగుణములను చూడడు. కర్మల గుఱించి అన్ని రహస్యములను తెలిసిన కారణముగా అతడు "విసుగు" చెందడు. వికారములకు దాసుడు కాని కారణముచే అతడు వుదాసీనుడు కాడు. అతడు సదా తన ప్రవృత్తిని పవిత్రము చేసికొనుటలో మునిగి యుండును. అతడు తన చరిత్రకు కళంకము కలిగించు మాటలు మాట్లాడడు, చూడడు. అతడు సదా ఆనందముగా నుండును. అశాంతి, దుఃఖము, అలసట అనునది తెలియనే తెలియదు.

శివబాబా తెలిపినాడు తప్పును మన ప్రియతముడు పరమాత్మునికి తెలుపుట వలన అతని తప్పు వృద్ధి చెందదు. సగమై పోవును. తప్పును పదే పదే చేయుటవలన అదే అలవాటై పోవును. జ్ఞానవంతుడైన వ్యక్తి మరల తప్పును చేయుటవలన దానికి నూరింతలు శిక్ష కలుగును. అన్నిటికన్న పెద్ద తప్పు తనను తాను (ఆత్మ) మరచిపోవుట మరియు పరమపిత పరమాత్మను మరచిపోవుట. దీని నుండియే అన్ని తప్పులు జనించును.

(వ్యక్తిగత సాధన గురించి, కర్మల గురించి శివబాబా ద్వారా తెలుపబడిన ఆరు మూలసూత్రాలను లేఖకుడిచట తెలిపినాడు. కర్మ సిద్ధాంతము ననుసరించి మిగిలిన పది మూలసూత్రములను సంక్షిప్తముగా ముందు తెలుపబడినది. ఈ పదునారు మూల సూత్రములను తెలిసికొని పదునారు కళలలో పరిపూర్ణులగుటకు మనము అభ్యసించ వలెను.)

# VIII. కర్మ గతి

"గహనం కర్మస్యగతిః" కర్మలగతి గుహ్యమైనది. దానిని మానవులు తమకుతామై ఎంత ప్రయత్నించినను తెలిసికొనలేరు. నేను స్వయముగా అవతరించి కర్మల యొక్క గుహ్యతను తెలుప వలసి వచ్చును అని గీతలో భగవంతుడు తెలిపినాడు. అపుడు పరమాత్మ బ్రహ్మబాబా ద్వారా మనకు కర్మల ఏ గుహ్య రహస్యమును తెలిపినాడు అను ప్రశ్న ఉదయించును. ఈ ప్రశ్న ఆధారముగా కొన్ని గుహ్య రహస్యములను మేము క్రింద పొందుపరచినాము. మన కర్మము సాధారణముగా ఆహారము, వ్యవహారము, వ్యాపారము, ఆచారము మొదలగు రూపములలోనే వ్యక్తమగును. ఇక మన జన్మమును భోగించుట మొదలగువానిని బట్టి సిద్ధించును. కావున వీటియందు శ్రద్ధ నుంచుకొని కర్మగతిని గురించి కొన్ని రహస్యములను తెలిపెదము.

పరమపిత పరమాత్మ శివుడు కర్మలగతి విషయములో ఏ గుహ్య రహస్యములను తెలిపినాడో వానిని తెలిపెదము. వానిలో మొదటిది మానవ ఆత్మ కర్మఫలితమును మానవ యోనులందే భోగించును. కర్మల ఫలితముగా మానవాత్మ పశుపక్షుల యోనులందు జన్మించదు.

## 2. స్వర్గము నరకము లెక్కడనో లేవు

స్వర్గము, వైకుంఠము లేక సుఖధామము భూమిపైన వున్నది. సూర్య, చంద్ర, నక్షత్రమండలములందు లేదు. నరకము పాతాళములో లేదు. సత్య, త్రేతాయుగములలో ఈ సృష్టి స్వర్గము. ద్వాపర, కలియుగములలోని యీ సృష్టియే నరకము. సత్యయుగములోని నరనారులే దేవీ దేవతలు. ద్వాపర యుగములో వారు మానవులు. కలియుగములో వారు ఆసురీ లక్షణములు కలిగినవారై యుందురు.

## 3. ఆహారము-విహారము

ఆహారము పవిత్రముగా అనగా సదాచారరీతిగా సంపాదించినదై యుండవలెను. ఆహారములో తామసిక పదార్థము లుండకూడదు. అది తయారుచేయబడినది కూడ బ్రహ్మచర్య పాలన చేయుచు యోగయుక్తులైన వారి చేతినుండి అయి యుండవలెను. లేకున్నచో అన్నదోషము అంటుకొనును. అది మానవుని మానసిక స్థితిని అల్లాడించివేయును.

సన్యాసులు "భిక్షాటనను" తమ ఒక ముఖ్యధారణగా తలచెదరు. వారు భిక్షాటననుండియే పొట్టనింపుకొనెదరు. దీని వలన అభిమానము నశించునని వారి విశ్వాసము. కాని శివ పరమాత్ముడు తెలుపునది యేమనగా ఈ ప్రకారము ఉదరము నింపుకొనుటవలన కర్మ లెక్కాచారము వలన మరల గృహస్థుల యిండ్లలో జన్మించుట మొదలగును. వికారులు వండిన ఆహారము భుజించుట వలన మన స్థితి ఉన్నతముగ నుండదు. పరమపిత పరమాత్మ శివుడు మాకు తెలిపినాడు. "అడుగుకొనుట కంటే చావు మేలు" మన చేయి సదా యిచ్చునటువంటి ముద్రలో నుండవలెను. సేవయే మన ధర్మము కావలయును. పరమపిత పరమాత్మ స్మృతిలో వుండి భోజనము తయారు చేయవలెను. స్వీకరించవలెను.

# 4. వివాహము

ఒక స్త్రీని వివాహమాడి సంసారము చేసిన అది కూడ బ్రహ్మ చర్యముతో సమానమైనదని మానవులు తెలిపెదరు. పరమపిత పరమాత్మ తెలిపినాడు సంపూర్ణ బ్రహ్మచర్యమే యోగి యొక్క పరమ ధర్మము. కామవికారములో మునిగి తేలువాడు భోగియేయైనాడు. అతనిని యోగి అనుటకు వీలులేదు. సంగమ యుగములో గృహస్థుడై యోగి కావలయుననుకొన్నవారు బ్రహ్మచర్యపాలన చేయవలెను. యోగి వికార కార్యములందు తన బుద్ధిని లగ్నము చేయరాదు. దృష్టి మరియు వృత్తి గృహస్థునికి నలువైపుల పరుగిడుచుండును. ఈశ్వరీయ స్మృతిలోని ఆనందములో లవలీనమగుటకు బ్రహ్మచర్య పాలన అత్యావశ్యకము. బ్రహ్మచర్యము యొక్క సంపూర్ణ పాలన కేవలము ఉపదేశము వినుటవలన కాదు. ఎవరి ఆత్మ జ్ఞానముతో మేలుకొని యోగము ద్వారా ఆనందమును ఆస్వాదించునో అతడే ఆత్మనిష్ఠ ద్వారా దీని పాలన చేయును.

# 5. కర్మ మరియు కోరిక

"మానవ జన్మ కర్మల కారణముగా మరియు కర్మ కోరికల కారణముగా కలుగునని చాలామంది తెలిపెదరు. కోరికలు మరియు కర్మలు త్యజించిన జనన మరణముల నుండి విడుదల పొంది యీ దుఃఖ సృష్టి నుండి ముక్తి లభించును" అని తెలిపెదరు. పరమపిత పరమాత్మ తెలుపుచున్నాడు. ఈ సృష్టిని మనమే మన దుష్కర్మల వలన దుఃఖమయము చేసితిమి. అంతేకాని ఆది నుండి సృష్టి దుఃఖ మయముగా లేదు. అందువలన మనమిపుడు సత్కర్మల ద్వారా సృష్టిని సుఖమయము చేయుటయే కర్తవ్యము. దీని కొఱకై అన్ని కోరికలను వదలిపెట్టవలసిన పనిలేదు. వికారముల నుండి ఉద్భవించు కోరికలను మాత్రము విడువవలెను. పదార్థములపై కోరికలను వదలవలయును.

## ౬. కర్మలనుండియే సంస్కారములు కలుగును

నేటి మన సంస్కారములు అనేక జన్మల నుండి సంక్రమించిన కర్మల ఫలితములే. అందువలన వీనిని మార్చు కొనుటకు మరల మనము కర్మలు చేసియే తీరవలెను. దివ్య సంస్కారములు నింపుకొనుటకై అభ్యాసమొనర్చవలెను. ఉదాహరణకు మనము అహంకారము యొక్క సంస్కారము నుండి విముక్తులము కావలయునని తలచినచో రాత్రి పగలు అహంకారోత్పాదక పరిస్థితులందుండి కూడ నిరహంకార స్థితిలో నమ్రతా పూర్వకముగా వ్యవహరింపవలసి యున్నది. అనేక పర్యాయములు ఆ పరిస్థితులలో మనము పవిత్రతతో వ్యవహరించుట వలన మనకు అహంకారము యొక్క స్థానములో నమ్రతయను సంస్కారము యొక్క స్థాపన యేర్పడి తుదకు అందే పరిపక్వత సిద్ధించును. కర్మలను వదలుట వలన మనలో మహనీయత రాదు. అయినచో ఆసురీ సంస్కారములు ొంతకాలము వరకు దాగియుండును. కర్మచేయక తప్పదు. కాని దానిని మంచి విధముగా ఆచరించుట మన విధి. ఈ సంస్కారములను భోగించి యిపుడు జ్ఞానము, యోగము ద్వారా వాటి పరివర్తన చేయుటచే అవి ముందు ముందు అభ్యాసమగును.

## ధర్మస్థాపకులు పరంధామము తిరిగి వెళ్ళరు

విభిన్న మతావలంబులు వారి వారి ధర్మస్థాపకులు నిర్యాణము పొందినారని తలచెదరు. కాని పరమపిత పరమాత్మ యిట్లు తెలుపుచున్నాడు. ధర్మస్థాపన గావించిన తరువాత ఆ ధర్మము వృద్ధియగుకార్యమును ధర్మస్థాపకులే నిర్వహింతురు. వారు నాటిన వృక్ష పరిపోషణకై మరల మరల వారు జన్మలను పరిగ్రహింతురు.

అంతేగాని అట్లే వదలివేయరు. వారు మరల జన్మించి యీ సృష్టిలోనే కర్మ యొనర్తురు. అంతములో పరమపిత పరమాత్మ, బ్రహ్మ మరియు సరస్వతి సహాయంతో అన్ని మనుష్యాత్మలను పరంధామ మునకు తిరిగి తీసికొని వెళ్ళును.

## సంగమయుగములో చేసిన కర్మ అధికాధిక ఫలదాయకము

కర్మగతి సందర్భముగా పరమపిత శివుడు మాకిది కూడా తెలిపినాడు. కలియుగాంతమున అనగా సత్యయుగ ఆరంభవు నందలి సంధికాలమునందు ఎవరైతే కర్మలు ఈశ్వరీయ జ్ఞానయోగములపై ఆధారపడి చేయునో దాని ఫలితము ఎన్నో రెట్లై రెండు యుగముల వరకు సదా సుఖము, శాంతి నొసగును. వారు సత్యస్వరూప పరమాత్మ స్మృతిలో నుండి అతని శ్రీమతముమీద నడచి, అతనికి సహయోగులై కర్మలు చేయుచుందురు. అట్టి కర్మలనే సత్కర్మలని పిలిచెదరు. సత్యస్వరూపుడు పరమాత్మునితో నుండి గాని, అతని సమ్మతి వలన గాని చేయబడిన కర్మలచే "సత్యయుగ" స్థాపన జరుగును. ఆ కర్మల వలననే ప్రకృతి కూడ సత్వగుణ ప్రధానమగును. పశుపక్షులందు కూడా హింసాప్రవృత్తి అంతరించును. పరమాత్ముని సహయోగత లేనిచో కర్మ "సత్కర్మ"గా పరివర్తన చెందదు. సత్కర్మలు సృష్టిలో జరుగునపుడు తమోగుణములు సమాప్తమగును. ఎపుడు మానవుడు పరమాత్ముని స్మృతిలో సత్కర్మచేయ నిమగ్నుడగునో అపుడు అతనితో వచ్చు అనేక నరనారిలు కూడా "సత్కర్మ" చేయుదురు. దీనివలన సత్యయుగము లేక కృతయుగము సంభవించును. సత్కర్మ పరమపిత పరమాత్మ ప్రభావము యొక్క ఫలితము. వికర్మ మాయ పంచవికారముల ప్రవేశము యొక్క పరిణామము.

# IX. వికార రహిత కర్మలనుండియే సుఖము- శాంతి

సుఖము మరియు దుఃఖము యొక్క సంబంధమెవరితో నున్నది. అది ఏ విధముగా ఉత్పన్నమగునో తెలిసికొనవలసిన ఆవశ్యకత కలదు. జీవితములో మనము క్షణక్షణము సుఖ, దుఃఖములనుభవించుచుందుము. ఆ సుఖ, దుఃఖములు కర్మల ఫలితములు. వీటి సంబంధము కర్మలతో కూడి వున్నది. శ్రేష్ఠకర్మ ఫలము శ్రేష్ఠముగనే యుండును. నిరంతర సర్వశ్రేష్ఠ సుఖప్రాప్తి కొఱకు సర్వశ్రేష్ఠములగు కర్మలయొక్క ఆవశ్యకత కలదు. చెడు కర్మలందు పరిపూర్ణ పరివర్తన రానంతవరకు సంపూర్ణసుఖము యొక్క అనుభవము కాదు.

## కర్మ యొక్క మహిమ

సుఖ దుఃఖములు రెండు పరమాత్ముడొసగునని చాలామంది తెలిపెదరు. అంతయును "ఈశ్వరేచ్ఛ" అని తెలుపుచూ తాము నిర్దోషులమనీ నిరూపించుటకు పలువురు ప్రయత్నించెదరు. ఇట్లు "ఈశ్వరేచ్ఛ" అని తెలుపు పద్ధతి నిర్బలుడు, మిథ్యాజ్ఞానియగు మానవుని మనోవృత్తిని తెలుపుచున్నది. పరమాత్ముడు సదా "సుఖకర్త -దుఃఖహర్త" అను పదములతోనే మహిమ చేయబడును. కాని "సుఖదాత మరియు దుఃఖదాత" అని కాదు. సుఖముతో పాటు దుఃఖము కూడా పరమాత్ముడే యొసగినచో అపుడు అతని మహిమను గుర్తింపవలసిన ఆవశ్యకతయే లేదు. సూర్యుని "ప్రకాశము మరియు అంధకారము" నొసగువాడని తెలిపెదరా? లేదు. సూర్యుని ధర్మము వెలుగును ప్రసాదించి అంధకారమును పారద్రోలుటయే. ఇదే విధముగా పరమాత్ముడు సదా "సుఖకర్త-దుఃఖహర్త" అయియున్నాడు.

మానవులు దుఃఖితులైనపుడు పరమాత్ముని వేడుకొందురు. పరమాత్ముని కార్యము దుఃఖము నుండి విడిపించుటయే కాని దుఃఖ బంధనములలో బంధించుటకాదు. పరమాత్ముడు సుఖదాత అయినచో అతడు కూడా కర్మసిద్ధాంతము నుల్లంఘింపడు. "నా యొక్క శ్రీమతానుసారముగా కర్మచేయువారే సుఖమును పొందెదరని'' అతడు కూడా తెలిపినాడు. ఈ ప్రకారముగా ఆచరణము అనగా కర్మము యొక్క మహిమను అతడు కూడా తెలిపినాడు. దుఃఖవినాశమును సుఖప్రాప్తిని కోరువారు పవిత్ర ప్రవృత్తియందవశ్యమపేక్ష వహించవలెను.

## సుఖసంతోషముల కొఱకు జ్ఞానము వ్యవహారములో తెచ్చుట ఆవశ్యకము

జ్ఞానము వలన సుఖము లభించునని చాలామంది నమ్మెదురు. సుఖప్రాప్తికై జ్ఞానులగుటకు వారు పురుషార్థము చేయుదురు. వాస్తవమునకు జ్ఞానమనగా తెలిసికొనుటయే. జ్ఞానమున కిది నామాంతరము మాత్రమే. ఈ జ్ఞానము సదా అభ్యసింపదగినది.

జ్ఞానము తెలిసికొన్న తరువాత కూడా సత్ కర్మలను ఆచరింప వలసిన అవసరమెంతైనా వున్నది. జ్ఞానమును ఆచరణ పూర్వకముగా వ్యవహారములోనికి గొనిరావలసిన ఆవశ్యకతయు కలదు.

## దుఃఖనివృత్తి సంకల్పములను జయించుట వలన జరుగదు

సుఖ, దుఃఖానుభవములు మనస్సు వలననే కలుగును. మనస్సును జయించినచో దుఃఖమును జయింపవచ్చునని చాలామంది తలచెదరు. కాని మనస్సు అనుభవ సాధనము మాత్రమే.

మనస్సు యొక్క కార్యము సంకల్పించుటయే. సంకల్పములు వచ్చుచునే యుండును. పరమాత్మునికి కొత్త సృష్టి చేయవలయునని సంకల్పము కలిగినదని ఉపనిషత్తులు పేర్కొనుచున్నవి. దీనిని బట్టి పరమాత్ముడు కూడ సంకల్పములుచేయుచుండునని రూఢమగు చున్నది. సంకల్పములు దేవతల మనస్సులలో కూడ ఉత్పన్నములగును.

## వికల్పములు మరియు వికర్మలే దుఃఖమునకు కారణములు

దుఃఖమును దూరము చేయవలెనన్న మనస్సులో కలుగు వికారయుక్త సంకల్పములను జయించి తీరవలెను. ఈ వికల్పములే మాయాజాలమైనది. మాయ ప్రకృతి లేక ధన సంపత్తి యొక్క పేరుకాదు. వికారములకు మారుపేరు. ముఖ్యమైన వికారములు ఐదు. అవి కామము, క్రోధము, లోభము, మోహము, అశుద్ధ అహంకార ములు అనునవి. వికార వశమున వచ్చు సంకల్పములను వికల్పములు అని చెప్పవచ్చును. వికార యుక్తకర్మలు "వికర్మలని" పిలువబడును.

సుఖప్రాప్తి, దుఃఖనివృత్తి కొఱకు మన కర్మలు వికర్మలు కాకుండా సత్కర్మలగుటకు పురుషార్థము చేయవలెను. దాని కొఱకు జ్ఞానము తెలిసికొనుట అవశ్యకము. జ్ఞానము ఒక సాధనము. దానిని సాధన రూపముగా ప్రయోగించుట వలననే జ్ఞానసార్థక్యమభి వృద్ధియగును. అపుడే జ్ఞానము సఫలీకృతమగును.

-: ఓం శాంతి :-



**ప్రజాపిత బ్రహ్మాకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయము**

డో.నెం. 11-8-1, సుబ్బరామయ్య స్కూల్ దగ్గర, విజయవాడ-520 001,

అంతర్జాతీయ ముఖ్య కేంద్రము : ఆబూ పర్వతము, రాజస్థాన్